# భావి తరాలకు స్ఫూర్తిదాయకం వడ్డే ఓబన్న

**-రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



వివరాలు 2లో

సూర్య

18వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

ఆదివారం 12 జనవరి 2025 : పేజీలు 8

# మరపురాని మంచి మనిషి వైఎస్ అభిషేక్ రెడ్డి

**-వైయస్ అభిషేక్ పార్థివ దేహానికి మాజీ సీఎం వైఎస్ జగన్ నివాళి**

**-యువ నేతకు కన్నీటి వీడ్కోలు -అంత్యక్రియల్లో భారీ జనవాహిని**



**పులివెందుల మేజర్ న్యూస్:** వైయస్సార్సీపి డాక్టర్స్ విభాగం రాష్ట్ర కార్యదర్శి వైయస్ అభిషేక్ రెడ్డి పార్థివ దేహాన్ని శనివారం సందర్శించి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఆయన సతీమణి వైయస్ భారతిలు నివాళు లర్పించారు. డాక్టర్ వైయస్ అభిషేక్ రెడ్డి అనారోగ్య కారణంగా గత కొంతకాలంగా హైదరాబాదులో చికిత్స పొందుతూ శుక్రవారం సాయంత్రం మృతి చెందిన విషయం విధితమే. మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, వైయస్ భారతి రెడ్డి లు బెంగళూరు నుంచి ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా పులివెందులకు కుటుంబ సమేతంగా వచ్చి నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ వైయస్ అభిషేక్ రెడ్డి సతీమణి సౌమ్య, పిల్లలను తల్లిదండ్రులు వైఎస్ మదన్మోహన్ రెడ్డి, మాధవి రెడ్డిలను ఓదార్చారు. పులివెందులలోని వైయస్ మదన్మోహన్ రెడ్డి ఇంటి నుంచి ప్రారంభమైన వైఎస్ అభిషేక్ రెడ్డి అంతిమయాత్రలో నడుచుకుంటూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాల్గొన్నారు పాల్గొన్నారు. వైసీపీ నేత డాక్టర్ అభిషేక్ రెడ్డి మృతదేహాన్ని ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి, జమ్మలమడుగు, మైదుకూరు మాజీ ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి, రఘురాంరెడ్డి, కమలాపురం టిడిపి నేత పుత్త నరసింహారెడ్డి, పులివెందుల మాజీ ఎమ్మెల్సీ టిడిపి ఇన్చార్జి బీటెక్ రవి, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి, కడప మాజీ ఎమ్మెల్యే అంజాద్ బాషా, మేయర్ సురేష్ బాబు, తదితర నేతలు నివాళు లర్పించారు. వైఎస్ ప్రతాపరెడ్డి, వైయస్ ఆనంద రెడ్డి, వైయస్ వెంకటరెడ్డి ,వైయస్ మనోహర్ రెడ్డి, దుష్యంత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, సర్వోత్తమ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అధికారం టిడిపి ది పనులు వైసీపి వా...!






వివరాలు 2 లో

**-ఆ గట్టునా ఉంటాం... ఈ గట్టునా ఉంటాం...-ఒకే గట్టున ఉన్నవాళ్లు వేచి చూడవలసిందేనా?**

**-గోపీలకే విలువ ఉందా? -నమ్ముకున్నోళ్ళు పరేషాన్ కావాల్సిందేనా?**

**ఇబ్బందులు పడ్డవారు సర్దుకోవాల్సిందేనా?**

రాజకీయ నాయకులకు సిగ్గు ఉండదు. స్మశానంలో ముగ్గు ఉం డదు అంటూ సినిమాలలో గతం లోనే కొన్ని డైలాగులను పేల్చారు. ప్రస్తుతం రాజకీయ నాయకుల ను చూస్తే అచ్చుగుద్దినట్లు సరిపోయే డైలాగు అది. ప్రస్తుతం రాష్ట్రంలో చాలా నియోజకవర్గాలలో జరుగు తున్న తంతు కూడా అదే. టిడిపి ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తమ పార్టీలో చేరాలంటే వైసిపి పార్టీకి రాజీనామా చేసి రావాలని అధిష్టానం చెప్పడంతో ఇదే అదనుగా ఎక్కడపడితే అక్కడ వైసిపి నాయకులు టిడిపిలో చేరిపోతున్నారు. ఎందుకో నియోజకవర్గ నాయకులు కూడా సాదరంగా కండువాలు వేసి ఆహ్వానిసు _న్నారు. అయితే పనుల విషయంలో కూడా వైసీపీ నుంచి వచ్చిన వారికి పెద్దపీట వేస్తున్నాడంతో ప్రస్తుతం తెలుగు తమ్ముళ్ల తో పాటు కూటమి కార్యకర్తలు కూడా ఆవేదన వ్యక్తం చేస్తూ, ఇన్నాళ్లు వారి వల్ల ఇబ్బందులు పడ్డాం. ఇప్పుడు వారికి పనులు చేసుకుంటూ పోతుంటే వీధిన పడ్డామంటూ మదనపడుతున్నారు.

## మంత్రి మండిపల్లి హామీతో సమ్మె విరమించిన ఏపీఎండీసీ కార్మికులు

**ఓబులవారిపల్లె మేజర్ న్యూస్:** ఏపీఎండిసీ కార్మిక సంఘాల సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఓబులవారిపల్లె మండలం, ముక్క వారిపల్లెలోని కుడా చైర్మన్ కార్యాలయం నందు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఏపీఎండిసీ కార్మిక సంఘాల సమస్యలపై సంబంధిత అధికారులు, కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మిగతా 2లో





## దర్జాగా కాలువ కబ్జా

**- రోడ్లపైనే కాలువల పైనే రేకుల షెడ్లు**

**- అనుమతులు పొందకుండా రేకుల షెడ్లతో దుకాణాల కొలువు**

**రాజంపేట రూరల్, మేజర్ న్యూస్:** మనం ఎక్కడైనా ఇల్లు కబ్జా, స్థలం కబ్జా ఇతరత్రా కబ్జాలు చూసి ఉంటాం.. కానీ రాజంపేట పట్టణం అలాగే బైపాస్ రోడ్లలో ప్రధాన రోడ్లు, కాలువలు కబ్జాకు గురవుతున్నాయి. కాలువల పైన , రోడ్లపైకి వచ్చి నాలుగు రేకులు దిగేసుకొని టైర్ అంగళ్ళు, పంచర్ షాపులు అంటూ వ్యాపారాలు ఇష్టానుసారంగా నడుపుకుంటున్నారు. వీటివల్ల రోడ్లు కుచించకపోతున్నాయి. ఒక వ్యాపారం నడపాలంటే మిగతా 2లో

## అట్టహాసంగా పుల్లంపేట ప్రీమియర్ లీగ్ ప్రారంభం

**-మొదటిరోజు హెూరాహెూరీగా జరిగిన పోరు...**

**-క్రీడా స్ఫూర్తితో మెలగాలంటూ నిర్వాహకుల సూచన..**

**-ఎస్బివీడిలో మొదలైన క్రికెట్ సంబరం**

**పుల్లంపేట, మేజర్ న్యూస్:** ప్రతి ఏడాది సంక్రాంతి సంబరాలలో భాగంగా రైల్వే కోడూరు నియోజక వర్గం పుల్లంపేట మండల మిగతా 2లో



# అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు



**రామాపురం మేజర్ న్యూస్:** సంక్రాంతి పండుగసందర్భంగా మండలంలో అసాంఘిక కార్యక్రమాలు కోడిపందాలు జూదం లాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెంకట సుధాకర్ రెడ్డి హెచ్చరించారు స్థానిక పోలీస్ స్టేషన్లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా పోలీసులు కొంతమందిమఫ్టీలో కొంతమంది యూనిఫాంలో తిరుగుతుంటారని కోడిపందాలు గాని గ్యాంబ్లింగాని అసభ్యకర డాన్సులు ఎలాంటి ఆ సాంఘిక కార్యక్రమాలు నిర్వహించిన చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు గ్రామాలలో ఎక్కడైనా అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్లు తెలిసినవారు పోలీసులకు గాని 9121100558 నంబర్ కు సమాచారం అందించాలని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు

# జూదాల పట్ల ఆసక్తి చూపితే కఠిన చర్యలు



**రైల్వే కోడూరు (రూరల్) మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు మండల ప్రాంతంలో ఎక్కడైనా కోడిపందాలు పేకాట సమాచారం తెలిస్తే కఠిన చర్యలు ఉంటాయని రైల్వే కోడూరు ఎస్సై నవీన్ బాబు తెలిపారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లా ఎస్పీ, డిఎస్పి, సిఐల ఆదేశాల మేరకు ప్రాంతాలలో తనిఖీలు ప్రారంభించామని ఆయన తెలిపారు. ఏదైనా సమాచారం తెలిస్తే ప్రజలు కూడా పోలీసులకు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. ముఖ్యంగా కఠినంగా వ్యవహరిస్తామని ఎవరైనా అసాంఘిక కార్యక్రమాల పట్ల దూరంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లారీ - ఐచర్ వాహనం ఢీ



**రాజంపేట, మేజర్ న్యూస్:** రాజంపేట మండలం ఊటుకూరు సచివాలయం వద్ద శనివారం రోడ్డు ప్రమాదం జరిగింది. కడప - చెన్నై జాతీయ రహదారిపై ఎదురు ఎదురుగా వస్తున్న లారీ - ఐచర్ వాహనం ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో నుజ్జు నుజ్జు అయిన ఐచర్ వాహనంలో డ్రైవర్ ఇరుక్కు పోగా, డ్రైవర్ను ట్రాక్టర్ సహాయంతో ప్రజలు, పోలీసులు బయటకు తీశారు. రెండు వాహనాల్లోని ఇరువురి డ్రైవర్లకు తీవ్ర గాయాలు కాగా వారిని ప్రాథమిక చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రధాన రహదారిపై ప్రమాదం జరగడంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ కు అంతరాయం కలిగింది. గ్రామ ప్రజల చొరవతో వాహనాలు తిరిగి ట్రాఫిక్ పునరుద్ధరణ చేశారు. రూరల్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# భావి తరాలకు స్ఫూర్తిదాయకం వడ్డే ఓబన్న

**రాయచోటి,మేజర్ న్యూస్:** స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న త్యాగాలు, భావి తరాలకు స్ఫూర్తిదాయకమని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం రాయచోటి పట్టణంలోని స్టేట్ గెస్ట్ హౌస్ నందు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.వడ్డె ఓబన, 11 జనవరి 1807న నంద్యాల జిల్లా, సంజమల మండలంలోని నొస్సం గ్రామంలో జన్మించారు. ఆయన వడ్డె సుబ్బన్న మరియు సుబ్బమ్మ దంపతులకు జన్మించారని, వడ్డె ఓబన్న గ్రామ రక్షకునిగా (తలారి)గా పని చేసే వారన్నారు. ఈ కార్యక్రమంలో పరుగు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దర్జాగా కాలువ కబ్జా

**(మొదటి పేజీ తరువాయి)**అందుకు మున్సిపల్ అధికారుల అనుమతి, ప్లాన్ అప్రూవల్, జిఎస్టి సర్టిఫికెట్ ఇలాంటి ఇతరత్రా అనుమతులు పొందాల్సి ఉంటుంది. ఇవేమీ లేకుండా ఎక్కడ స్థలం దొరికితే అక్కడ ఆఖరికి రోడ్డుపైన వర్షాలు పడితే నీరు రోడ్లపై నిలబడకుండా కాలువలో ప్రవహించేందుకు కూడా అవకాశం లేకుండా కాలువలు పైన నాలుగు రేకులు, రెండు కుర్చీలు, ఒక టేబుల్ పెట్టుకొని పంచర్ షాప్ లంటూ, టైరు షాపులు అంటూ, వాహనాలకు సంబంధించిన ఇతరత్రా వస్తువుల పేరిట వ్యాపారాలు నడుపుకుంటూ దర్జాగా జీవనం సాగిస్తున్నారు. ఇదేమని ప్రశ్నిస్తే మా ఇష్టం మాకు ఎక్కడ నచ్చితే అక్కడ చేసుకుంటాం అడగడానికి నువ్వు ఎవరు అని బెదిరిస్తున్నారు. వీరిని ప్రశ్నించేవారు లేక ఇలా చేస్తున్నారా.. లేక ఇందులో ఇంకేమైనా తిరకాసు ఉందా అని కొందరు ఆశ్చర్యపోతున్నారు. ఏదైనా వ్యాపారం నడుపుకోవడానికి ఒక రూము తీసుకుంటే అందుకు అడ్వాన్సులు , రూమ్ రెంట్లు కరెంటు చార్జీలు ఇవన్నీ కట్టాలి. అవన్నీ పని లేకుండా అటుపక్క ఇటుపక్క నాలుగు రేకులు నాటి పైన ఒక రేకు పెట్టి ఒక చిన్న గదిలాగా ఎక్కడపడితే అక్కడ వేసుకొని దొంగ కరెంటు తీసుకుంటూ అక్రమ లాభార్జన చేస్తున్న కొందరు వ్యాపారస్తులను మున్సిపల్ అధికారులు చొరవ తీసుకొని



ఇలాంటి వారిని కట్టడి చేసి పద్ధతిగా రూములు తీసుకొని ట్యాక్స్ పే చేస్తూ వ్యాపారాలు నడుపుకుంటున్న వారికి సహకరించాలని ఇతర వ్యాపారస్తులు కోరుకుంటున్నారు.

# మంత్రి మండిపల్లి హామీతో సమ్మె విరమించిన ఏపీఎండీసీ కార్మికులు

**(మొదటి పేజీ తరువాయి)**మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గత తొమ్మిది రోజులుగా ఏపీఎండీసీ కార్మిక సంఘాలు తమ సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేయడం జరుగుతుందన్నారు. ఏపీఎండీసీ కార్మిక సంఘాల సమస్యలపై ఏపీఎండిసి మేనేజింగ్ డైరెక్టర్, ప్రిన్సిపల్ సెక్రెటరీ మరియు గనుల శాఖ మంత్రితో సంప్రదించి జనవరి 25వ తేదీ లోపల సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని కార్మిక సంఘాలకు మంత్రి హామీ ఇచ్చారు. దీంతో వారు తాత్కారికంగా సమ్మె విరమించడం జరిగింది ,ఇందులో ముఖ్యంగా ఏపీఎండీసీ కార్మికులను రెగ్యులర్ చేయాలని, రెగ్యులర్ కార్మికులకు పే స్కేల్స్ కేటాయించాలని, మరియు ప్రమోషన్లు కల్పించాలని, సీఎండీ టెండర్ను ఆపాలని, కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తూ సమ్మె చేయడం జరుగుతుందన్నారు. ఈ సమస్యలన్నీ 25వ తేదీ లోపల పరిష్కరిస్తామని మంత్రి వారికి హామీ ఇచ్చారు. దీంతో వారు తాత్కాలికంగా సమ్మె విరమించడం జరిగిందన్నారు ,ఈ కార్యక్రమంలో ఏపీఎండిసి కార్మిక సంఘాలు, తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా పుల్లంపేట ప్రీమియర్ లీగ్ ప్రారంభం

**(మొదటి పేజీ తరువాయి)** కేంద్రంలో నిర్వహించే పుల్లంపేట ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. నేటి దినపత్రిక సూర్య ఆధ్వర్యంలో ఎన్నారైలు నరసింహారెడ్డి, పసుపులేటి సాంబ, స్థానిక వ్యాపారి సుధాకర్ రెడ్డి సహకారంతో నిర్వాహకులు మూగ వెంకట్ రెడ్డి, చొప్పా రాజారెడ్డి, పిడికిడి సుధాకర్ నాయుడు, చింతా శ్రీకాంత్ రెడ్డి లు క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలకు పుట్టినిల్లుగా ఉన్న పుల్లంపేటలో ప్రతి ఏడాది క్రికెట్ పోటీలు నిర్వహించడం ఆనవాయితీ అని, ఎటువంటి ఇబ్బందులు లేకుండా అసలైన క్రికెట్ మజాను ఆస్వాదించాలంటే తప్పనిసరిగా పుల్లంపేటలో క్రికెట్ ఆడాలని, ఆహ్లాదకరమైన వాతావరణంలో, పచ్చని మైదానంలో క్రీడాకారులు తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శిస్తే భవిష్యత్తులో వారు మరింత ఉన్నత స్థితికి ఎదగేలా ఈ వేదిక ఉపయోగపడుతుందని వారు తెలియజేశారు. ప్రథమ ద్వితీయ బహుమతులతో పాటు ఆకర్షణీయమైన ట్రోఫీలను అందజేయబోతున్నామని, గెలుపోటములను సమానంగా తీసుకొని






ముందుకు వెళ్ళినప్పుడే క్రీడాకారులు భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను అధిగమించవచ్చని వారు తెలియజేశారు.

**మొదటి రోజు హోరాహోరీ..**పుల్లంపేట ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీల్లో భాగంగా మొదటి రోజు పోటీలు హోరాహోరీగా జరిగాయి. ఉదయం జరిగిన మ్యాచ్లో సిహెచ్ 11 జట్టు శ్రీరాముల పేట జట్టుపై విజయం సాధించగా మధ్యాహ్నం జరిగిన పోటీలలో వినీత్ లెవెన్ పై యాసిన్ 11 విజయం సాధించింది. సంక్రాంతి పండుగ సందర్భంగా ఇక్కడి జరిగే పోటీలను వీక్షించేందుకు భారీ ఎత్తున ప్రజలు హాజరు అవుతూ ఉండడంతో ఎస్విడి క్రీడా మైదానం లో పండగ వాతావరణం కనిపిస్తుంది.

# అధికారం టిడిపి ది పనులు వైసిపి వా!

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**




అధికారం టిడిపిది అయితే పనులు మాత్రం చేసేది వైసిపి నాయకులు. వైసీపీ నాయకులు అంటే వైసీపీగా కండువా వేసుకుని మాత్రం పనులు చేయరు. పసుపు కండువా వేసుకున్న వైసీపీ నాయకులు కూటమి నాయకులకు కొరకరాని కొయ్యలా తయారయ్యారు. ప్రస్తుతం చాలా నియోజకవర్గాలలో వైసీపీ నాయకుల హవా కొనసాగుతూ ఉంటే, వారి వల్ల ఇబ్బంది పడ్డ టిడిపి నాయకులు కార్యకర్తలు ఇదేమి కర్మ బాబు అంటూ అధిష్టానం వైపు దీనంగా ఎదురుచూస్తున్నారు. ఎందుకంటే గత ఐదు ఏళ్ళుగా వైసీపీ ప్రభుత్వంలో అనేకమంది తెలుగుదేశం నాయకులు కానీ, ఇతర పార్టీ నాయకులకు కానీ ఇబ్బందులు పడ్డారు. అదే కసితో వైసిపి ని ఓడించి అధికారంలోకి వచ్చామని ఆనందించే లోపే చాలా మంది వైసిపి పార్టీలో చక్రం తిప్పిన నాయకులు ఆరు నెలలు తిరగకముందే టిడిపిలోకి గోడ దూకి ప్రస్తుతం వారే అసలైన టిడిపి నాయకుల్లా చలామణి అవుతున్నారు. ఇప్పుడు ప్రభుత్వం కేటాయించే పనుల్లో కూడా వైసిపి నుంచి వచ్చిన వారికే పెద్ద ఎత్తున ప్రాధాన్యత లభిస్తుండడంతో అసలు ఏం జరుగుతుందో అర్థం చేసుకోలేని పరిస్థితుల్లో తెలుగు తమ్ముళ్లు పడిపోయారు. అధిష్టానం రాజీనామా చేసి వస్తే వైసిపి నాయకులు చేర్చుకోమని చెప్పడం, నియోజవర్గ నాయకులు ఇబ్బంది పడ్డ కార్యకర్తలతో సంబంధం లేకుండా వారి గ్రామాలు మండలాలలో సంబంధించిన నాయకులను, నియోజకవర్గ నాయకులను యదేచ్చగా ఆహ్వానించి కండువాలు కప్పేస్తున్నాడంతో ప్రస్తుతం రాష్ట్రంలో తెలుగు కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందని పలువురు చమత్కరిస్తున్నారు. చాలా ప్రాంతాలలో ఈ విషయం నిజమే అనేలా బహిరంగంగానే తెలుగు తమ్ముళ్లు కూడా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజురోజుకు పసుపు కండువాలు కప్పుకున్న వైకాపా వారి పెత్తనం ఎక్కువైపోతుండడంతో ఆ గట్టున వారే ఈ గట్టున వారే మరి ఒకే గట్టుపై ఉంటున్న మా పరిస్థితి ఏంటి అంటూ పలువురు తెలుగు తమ్ముళ్లు ఆవేదన వ్యక్తం చేస్తూ బహిరంగంగానే తమను పట్టించుకోకుండా వ్యవహరిస్తున్న నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**సభ్యత్వ నమోదులను వైకాపా వారే అధికం,,,**

పక్కా ప్రణాళిక ప్రకారం తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సభ్యత్వ నమోదులో వైసిపి వారు చాలా తెలివిగా సభ్యత్వాలు నమోదు చేసి కండువాలు కప్పుకోకుండానే తెలుగుదేశం కుటుంబ సభ్యులయ్యారు. ఇది ఇటీవల జరిగిన సభ్యత్వ నమోదులో స్పష్టంగా అర్థమవుతుంది. తెలుగుదేశం పార్టీకి అనాదిగా వస్తున్న కార్యకర్తల బలం కు తోడు కొత్తగా చేసిన సభ్యత్వ నమోదు 50 శాతం అధికం కావడం చూస్తుంటే మరి బులుగు తమ్ముళ్ళు పసుపు రంగు మార్చేందుకు సభ్యత్వ నమోదునే ప్రాథమికంగా చేసుకొని రంగంలోకి దిగడం, ప్రస్తుతం కొన్ని నియోజకవర్గాలలో టిడిపి నాయకులు, వైసిపి నాయకులు ములాకత్ లో మిలాకత్ అవుతుండడం, ఎప్పటినుండో పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తలను కాకుండా వైసిపి కార్యకర్తలను పార్టీలో చేర్చుకునేందుకు ఉత్సాహం చూపుతుండడం ఇలా ఒకటి కాదు భవిష్యత్తులో టిడిపి కార్యకర్తలకు నాయకులకు షాక్ ఇచ్చేలా, వైసిపి నాయకులు కార్యకర్తలకు భరోసా ఇచ్చేలా ప్రస్తుతం కొనసాగుతున్న రాజకీయం చూస్తుంటే స్పష్టంగా అర్థమవుతుందని, ఇప్పటికైనా టిడిపి అధిష్టానం మేలుకోక పోతే మూడు పార్టీల కూటమిలో నాలుగవ పార్టీలోని 50 శాతం నాయకులు కార్యకర్తలు చేరడం ఖాయంలా కనిపిస్తుంది. అదే జరిగితే భవిష్యత్తులో కూటమిపై ఓటమి ప్రభావం ఎదురయ్యే అవకాశం మెండుగా కనిపిస్తుందని, ఐదేళ్లలో వైసిపి అధికారంలో ఉన్నప్పుడు అధికారం వెలగబెట్టిన నాయకులు ఇప్పుడు అధికారం పోగానే రంగు మార్చేసి మరోసారి అధికారం కోసం కష్టపడ్డ కార్యకర్తల కడుపు కొడుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరి చూడాలి ఎన్నికల ముందు తెలుగుదేశం కార్యకర్తలకు అండగా ఉంటాం, వైసీపీ నాయకుల భరతం పడతాం, తెలుగు తమ్ములను ఇబ్బంది పెట్టిన వారిని ఎవరిని వదలం అని చెప్పిన మాటలు అధిష్టానం ఏమైనా గుర్తుపెట్టుకుంటుందో లేదో...

# విజ్ డమ్ సీబీఎస్ఈ స్కూల్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు





**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** స్థానిక రైల్వేకోడూరు, గాంధీనగర్ నగర్లో విజ్ డమ్ సిబిఎస్ఇ స్కూల్ నందు ఘనంగా ముందస్తు సంకాంత్రి సంబరాలు శనివారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటి (రంగాళి) నిర్వహించారు. విజేతలకు ముఖ్య ఆతిథిగా హజరైన డా॥ వెరోనిక రెడ్డి బహుమతులను అందించారు. ఈ కార్యక్రమానికి విద్యాసంస్థల ఛైర్మెన్ ప్రదీప్ అధ్యక్షత వహించి, సంకాంత్రి విశిష్టతను వివరించి, పిల్లలకు భోగి పళ్ళతో ఆశీర్వందించారు. కార్యక్రమం నందు విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, హరిదాసు, సోదమ్మ వేషాలు ఎంతోగానో అలరించాయి. ఈ కార్యక్రమం నందు నని విద్యాసంస్థల ఛైర్మెన్ టి ప్రదీప్, అడ్మిన్ డైరెక్టర్ టి మదన్మోహన్, (పిన్సిపాల్ ) టీ ప్రియాంక, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# దశాబ్దాల సమస్యకు పరిష్కారం చూపిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా

**- శ్రీనివాసపురం ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి ప్రశంస**



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** కర్ణాటక – ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ను కలుపుతూ రాయ ల్పాడు నుంచి ముదుమడుగు మీదుగా అటవీ ప్రాంతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మదనపల్లి గ్రామీణ మండలం మిట్టామ్రి గ్రామ సరిహద్దు వరకు రోడ్డు నిర్మించేందుకు కర్ణాటక రాష్ట్రం శ్రీనివాసపురం ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి,మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషాలు కర్ణాటక ఆంధ్ర సరిహద్దు అటవీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఇరు రాష్ట్రాల ప్రజలకు హామీ ఇచ్చారు.శనివారం కోళ్లబైలు పంచాయతీ పర్యటన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్లిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా గ్రామస్తుల ఆహ్వానం మేరకు కర్ణాటక సరిహద్దు అటవీ ప్రాంతం వరకు మూడున్నర కిలోమీటర్ల మేర అటవీ ప్రాంతం గుండా నడిచి కర్ణాటక సరిహద్దులో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు.గతంలో ఏ పాలకులు వెళ్లలేని మార్గం గుండా ఎమ్మెల్యే ప్రయాణించి ప్రజల కష్టాలను స్వయంగా పరిశీలించిన అనంతరం మిట్టామ్రి గ్రామస్తుల కోరిక మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టేందుకు తోడ్పాటున అందిస్తానని తెలిపారు.శ్రీనివాసపురం ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి సైతం ఎమ్మెల్యే షాజహాన్ భాష చొరవను అభినందించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు జె.వి.రమణ ,సర్పంచ్ ఆనందరెడ్డి,జెసిబి వేణు,రాయచోటి శశి కుమార్,జీవీ నాయుడు,కమలామరి కృష్ణ,సురేందర్ రెడ్డి,బీదం గురునాథ్ యాదవ్,జెసిబి ఈశ్వర్ నాయుడు,మేడిపల్లి శంకర్ నాయుడు, శ్యామలమ్మ,శ్రీనివాసులు నాయుడు,రెడ్డి రాయల్,చలపతి,ఆంధ్ర కర్ణాటక సరిహద్దు గ్రామాల ప్రజలు,రెవెన్యూ పంచాయతీరాజ్ అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# పాడి రైతులకు అధిక ప్రభుత్వ ప్రోత్సాహం మినీ గోకులాలు

**-గోకులం షెడ్డు ప్రారంభోత్సవంలో లక్ష్మీ ప్రసాద్ రెడ్డి**



**రామాపురం మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లో పాడి రైతుల కోసం కూటమి ప్రభుత్వం అధిక ప్రోత్సాహంతో గోకులం షెడ్లను ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై శుక్రవారం మండలం కల్పనాయుని చెరువు పంచాయతీలోని మూలపల్లి. గ్రామంలో రైతుల గోకులం షెడ్లను ప్రారంభించారు. అనంతరం టిడిపి నాయకుడు రేఖ ఆంజనేయులు ఆయనకు తేనేటి విందు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోకులం షెడ్ నిర్మాణం త్వరగా పూర్తిచేసి నందుకు రైతులను అభినందించారు. ప్రతి పాడి రైతుకు షెడ్డు నిర్మాణంతో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేశారు. గో కులాలు షెడ్ల మంజూరుకు కృషి చేసిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు. రాయచోటి నియోజకవర్గం లో అభివృద్ధి పనులలో భాగంగా,సిమెంట్ రోడ్లు డ్రైనేజీ కాలవలు త్రాగునీటి సమస్య ప్రతి గ్రామంలో కల్పించి ప్రజలకు సౌకర్యంగా ఉండేలా చేపడుతామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాలలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకొని అన్ని సమస్యలను పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం గువ్వల చెరువు లో మండల మైనార్టీ టిడిపి నాయకుడు అజాం తండ్రి జమురుత్ ప్రమాదంలో కిందపడి చికిత్స చేయించుకుని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న అతనును పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జాషువా టిడిపి చంద్రమౌళి రేఖం ఆంజనేయులు బ్రదర్స్. చెన్న కృష్ణారెడ్డి. రెడ్డి కుమార్. గండికోట భాస్కర్ రెడ్డి.తిమ్మారెడ్డి. అజాం.చిట్టి రామసుబ్బయ్య. లోకేష్. సుధాకర్ ధనుంజయ. అన్నయ్య మల్లికార్జున. నాగరాజు.నాయకులు ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** వడ్డెరల ముద్దుబిడ్డ,తొలితరం స్వతంత్ర సమర యోధుడు, రేనాటి వీరుడు వడ్డే ఓబన్న 218 వ జయంతి వేడుకలు తంబళ్లపల్లె మండల కేంద్రం సమీపంలోని ఏటిగడ్డపల్లెలో వడ్డెర సంఘం ఆధ్వర్యంలో శనివారం ఉదయం ఘనంగా నిర్వహించారు.తొలుత ఓబన్న చిత్ర పటానికి పూలమాల వేసి కొబ్బరి కాయకొట్టి కర్పూర హారతి ఇచ్చి మిఠాయిలు పంచి పెట్టారు.ఈ కార్యక్రమంలో పెద్దేరు ప్రాజెక్టు ఆయకట్టు ఛైర్మన్ కొటాల శివకుమార్, లక్ష్మిపతి,సంఘం మహిళా అధ్యక్షురాలు రామలక్ష్మి, మండల నాయకులు రమేష్ బాబు, జనసేన పార్టీ కార్యదర్శి హరివేంద్ర,రేపన మల్లికార్జున, శివకేశవులు,జనార్ధన,బుజ్జన్న, శ్రీనివాసులు, వెంకటరమణ, నాగరాజు,సుబ్బరాజు,సోమశేఖర్, రామ్మూర్తి,మారప్ప, రెడ్డెప్ప,నాగులప్ప, వెంకటస్వామి,రామచంద్ర, రాధాకృష్ణ,బాలు, సదా, సాంబ, శివ,మహిళలు నాగమ్మ,మాసమ్మ,యశోద, చిన్నక్క,మంజుల, నాగవేణి,నాగలక్ష్మి,సంజీవ,రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.



# గోశాలను ప్రారంభించిన ప్రభుత్వ విప్



**రైల్వే కోడూరు (రూరల్) మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు మండలంలోని రెడ్డివారి పల్లెలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, ముక్కా సాయి వికాస్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు గ్రామంలోకి ప్రవేశించగానే పూర్తి స్థాయిలో టిడిపి, జనసేన శ్రేణులు మేళ తాళాలతో డప్పు వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం నూతనంగా నిర్మించిన మినీ గోశాలను వీరు ఇరువురు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యంగా పశు వుల కొరకు గోశాలను నిర్మించడం ఎంతో శుభదాయకమని వారు అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని పశువుల షెడ్లను నిర్మించి పశువులను కాపాడే బాధ్యతగా ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఒక దిన జోనల్ స్త్రీల రిట్రీట్




**రైల్వే కోడూరు (రూరల్) మేజర్ న్యూస్:**నెల్లూరు సెంటర్లో లిడియా స్థానిక స్త్రీల సమాజం కార్యక్రమంలో రైల్వే కోడూరుకు చెందిన ఎస్ ఏ ఎల్ సి లూథరన్ చర్చి స్త్రీల సమాజం వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక స్త్రీల సమాజం కార్యక్రమాన్ని సెయింట్ థామస్ లూథరన్ చర్చిలో ఒక దిన జోనల్ స్త్రీల సమాజం కార్యక్రమానికి రైల్వే కోడూరు కు చెందిన మహిళలు దాదాపు 30 మంది పాల్గొన్నట్లు రెవ కె స్టాన్లీ తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్నమయ్య జిల్లా, తిరుపతి జిల్లా, నెల్లూరు జిల్లాలో చెందిన క్రైస్తవ మహిళలు పాల్గొని దైవ వాక్యాన్ని వింటూ దైవ కార్యక్రమాల పట్ల స్త్రీలు ఆసక్తి కలిగి ఉండేలా కార్యక్రమంలో తెలియజేసినట్లు స్టాన్లీ తెలిపారు. క్రైస్తవ మతానికి చెందిన మహిళలు గత కొన్ని సంవత్సరాలుగా ఒక దిన జోనల్ రిట్రీట్ జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు ప్రాంతానికి చెందిన శాంతమ్మ థామస్,రచన, మేరీ గ్లోరియా, రాణి సంయుక్త, పాలెం మేరీ, పద్మావతమ్మ తో పాటు కోడూరు ప్రాంతానికి చెందిన మహిళలు పాల్గొన్నారు.

# టిడిపి సభ్యత్వ నమోదు రాష్ట్రచరిత్రలో సరికొత్త అధ్యాయం

**- టిడిపి బోనాసి జాన్ బాబు స్పష్టం**



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ నాయకత్వాన్ని కార్యకర్తలకు చేరువ చేయడమే సభ్యత్వ నమోదు లక్ష్యమని టిడిపి నాయకులు బోనాసి జాన్‌బాబు పేర్కొన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం తుది అంకానికి చేరుకున్న నేపథ్యంలో శనివారం ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా ఆదేశాల మేరకు కొండామ్రిపల్లెలో సభ్యత్వ నమోదు శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జాన్‌బాబు మాట్లాడుతూ మాట్లాడుతూ ఏపీలో 45 సంవత్సరాల సుధీర్ఘచరిత్ర కలిగిన తెలుగుదేశం పార్టీ విశేష ప్రజాదరణ పొందుతుం దన్నారు. ఆంధ్రుల ఆత్మగౌరవం పేరిట స్వర్గీయ ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీని సీఎం చంద్రబాబు నాయుడు,యువ మంత్రి నారా లోకేష్ సమర్థవంతంగా ముందుకు తీసుకెళుతున్నారన్నారు.కార్యకర్తల శ్రేయస్సు,సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని సభ్యత్వ నమోదుకు శ్రీకారం చుట్టారన్నారు.ఇప్పటివరకు కోటిమంది టిడిపి సభ్యత్వాలు తీసుకోవడం సరికొత్త చరిత్ర అని కితాబునిచ్చారు.సభ్యత్వ నమోదు తీసుకున్న ప్రతి ఒక్కరికి రూ.5 లక్షల ప్రమాద భీమా,సంక్షేమ పథకాలు వర్తిస్తాయని పేర్కొన్నారు.మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా సూచనలు మేరకు నిర్విరామంగా సభ్యత్వ నమోదు చేపట్టామని,రేపటితో సభ్యత్వ నమోదు గడువు ముగుస్తుందని ప్రతి ఒక్కరూ సభ్యత్వాన్ని తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కె.తిమ్మరాయుడు, బి.లక్ష్మన్న, జి.వెంకటపతి,టి.గంగయ్య మరియు కొండామ్రిపల్లె పంచాయతీ యువత,ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఎస్.బి.వి.డీ కళాశాలలో సంక్రాంతి సంబరాలు



పుల్లంపేట, మేజర్‌న్యూస్ : ఎంతో చరిత్ర కలిగిన ఎస్‌బివిడి సభ జూనియర్ కళాశాలలో శనివారం నాడు ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. కళాశాల కరస్పాండెంట్ నూకల శ్రీరాములు, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ చలమయ్య, ప్రిన్సిపల్ బాలాజీ రాజు ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలు, ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం భోగి మంటల నడుమ సంక్రాంతి విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ హిందూ సాంప్రదాయ ప్రకారం సంక్రాంతికి ఎంతో ప్రాధాన్యత ఉందని, తెలుగు ప్రజలకు సంక్రాంతి ల జరిగే మూడు రోజుల పండగ చాలా ముఖ్యమైనదని, మూడు రోజులు పాటు జరిగే మూడు పండుగలకు మూడు విశిష్ట ప్రత్యేకతలు ఉన్నాయని వారు తెలియజేశారు. ప్రతి విద్యార్థి భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను పండుగ ల ప్రాముఖ్యతను తెలుసుకొని అనుసరించాలని, ప్రతి పండుగలోనూ ఒక విశిష్టత ఉందని వారు తెలియజేశారు. సంక్రాంతి సంబరాలలో ప్రతి విద్యార్థి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగేలా ఈ సంక్రాంతి నుండి ప్రతి విద్యార్థి తమ లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని వారు సూచించారు. ఈ ముందస్తు వేడుకల సందర్భంగా విద్యార్థి, విద్యార్థినిలు సాంప్రదాయ దుస్తులలో వేడుకలకు హాజరు కావడం అందరిని అమితంగా ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి కార్యక్రమంలో రూపానంద రెడ్డి , ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్



రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ : మొట్ట మొదటి స్వాతంత్ర్య సంగ్రామం 1857 సిపాయిల తిరుగు బాటుతో మొదలైందని చరిత్రకారుల అభిప్రాయం. కాని దానికంటే 11 సంవత్సరాల ముందే ఈ ఆంధ్రప్రదేశం లోని దేవాటి గడ్డపై అధిక పన్నుల వసూళ్లకు వ్యతిరేకంగా రాయలసీమ రైతుల హక్కుల కోసం బ్రిటీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ వారికి వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో చిన్న, సన్న, మధ్యతరగతి రైతులను అనగా వడ్డి, బోయ, యానాది,చెంచు వంటి గిరిజని సంధర జాతులను సుమారు 9000 మంది సైన్యాన్ని ఏర్పాటు చేసి, ఆ సైన్యానికి సర్వ సైన్యాధ్యక్షుడిగా శ్రీ ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి కుడిభుజమై, వలసపాలకులను గడగడలాడించిన గొప్ప గరళా యుద్ధవీరుడు శ్రీ వడ్డె ఓబన్న 238 జయంతి తేదీ 11 జనవరి 2025న అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు టౌన్ చిత్వలి రోడ్డు గౌర్నమెంట్ హాస్పిటల్ దగ్గర నెలకొల్పిన శ్రీ వడ్డి ఓబన్న విగ్రహం దగ్గర జరిపే జయంతి కార్యక్రమానికివిచ్చేసినకడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపా నంద రెడ్డి , ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ . యువనేత ముక్కాసాయి వికాస్ రెడ్డి.ఈ కార్యక్ర మంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# చైతన్య సంస్థలో అంగరంగ వైభవంగా సంక్రాంతి సంబరాలు



మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ : చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ముత్తు ఆంగ్ల మధ్య పాఠశాలలో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి.శనివారం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపీ ఆనందన్,అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ జీవీఎస్ బాబు,సంస్థ జనరల్ సెక్రటరీ కవిత రాణి,ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు గిరిజమ్మాల్ తోపాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం కలిసి రంగవల్లులతో వేడుకలు ప్రారంభించారు.భోగి మంటలతో ఆశ్రమంలో ఉన్న గోవులకు పూజ చేసి సంబరాలు చేసుకున్నారు.పాత వస్తువులన్నీ భోగి మంటల్లో వేసి చెడును భోగి మంటల్లో దహనం చేసి మంచిని కొత్తదనాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.ఈ సంద ర్భంగా కార్యదర్శి కవిత రాణి మాట్లాడుతూ సంక్రాంతి పండగను పట్టణాల నుండి పల్లెలకు వచ్చి కన్నులు పండగగా కుటుంబ సమేతంగా జరుపుకునే తెలుగు వారి పండగ అన్నారు.రైతులు కష్టపడి పండించిన పంటను మొట్టమొదటి సారి దేవుడికి నైవేద్యం పెట్టి అందరూ క్షేమంగా సంతోషంగా ఉండాలని రైతులు కోరుకుంటారని గుర్తు చేశారు.సంస్థ అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ జీవీఎస్ బాబు మాట్లాడుతూ సంస్కృతి,సాంప్రదాయాల పైన పిల్లలందరికీ అవగాహనా కల్పించాలని సంక్రాంతి పండుగ సందర్భంగా (పెద్దలకు) పూర్వీకులకు బట్టలు పెట్టి ఇష్టమైవాన్ని ప్రార్థిస్తారని తెలిపారు.నేడు విదేశాల్లో ఉంటూ సంస్థ కోసం 10500 రూపాయలు విలువ చేసే బీరువా వితరణ చేసిన గౌతమ్‌వారికుటుంబసభ్యులకు కృతజ్ఞతలు సం క్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రంగ వల్లులు వేసిన వారికి సంస్థ అధ్యక్షులు విశ్రాంత ఉపాధ్యాయులురామకృష్ణతోకలిసి ప్రథమ,ద్వితీయ, తృతీయ బహుమతులు అందచేశారు. అలాగే దాతలకు,పాత్రికేయులకు,మిత్రులకు,శ్రేయోభిలాషు లకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

# బ్రిటీష్ వారికి భారతీయుల సత్తాచూపిన యోధుడు వడ్డే ఓబన్న

- కొనియాడిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా



మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ : ఆంగ్లేయుల వెన్నుల్లో వణుకు పుట్టించిన యోధుడు వడ్డే ఓబన్న అన్న కొనియాడిన ఎమ్మెల్యే షాజహాన్ కితాబు నిచ్చారు.వడ్డే ఓబన్న జయంతిని పురస్కరిం చుకొని శనివారం వడ్డెర సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో నిర్వహించిన బైక్ ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా షాజ హాన్ బాషా మాట్లాడుతూ భారతదేశాన్ని స్వాధీనం చేసుకోవాలనే ఆంగ్లేయుల కుట్రలని తిప్పికొట్టి,తన గుండె ధైర్యంతో వారిలో భయాన్ని పుట్టించార న్నారు. అటువంటి మహాయోధుడు వడ్డెర కులంలో జన్మించడం ఆ జాతికి గర్వకారణమన్నారు.వడ్డెరల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్దపీట వేస్తున్నార న్నారు.నియోజకవర్గంలో వడ్డెరకులస్తులఅభ్యున్నతికి తనవంతు సహకారం అందిస్తాన న్నారు. ముఖ్య ంగా వడ్డెర సంక్షేమ భవన నిర్మాణం కొరకు 10 కుంటల స్థలం,వడ్డెరల శ్రేయస్సు కోసంరూ.10లక్షలు అంద జేస్తాననిహామీఇచ్చారు.అనంతరంవడ్డెర ప్రముఖులు మాట్లాడుతూ వడ్డే ఓబన్న జయంతి వేడుకలకు హాజరై,హామీల వర్షం కురిపించిన ఎమ్మెల్యే షాజ హాన్ బాషా కృతజ్ఞతలు తెలియ జేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే బడుగు,బలహీన వర్గాల పక్షపాతి అని కొనియాడారు.ఈ కార్యక్ర మంలో మదనపల్లె వడ్డెర సంఘం పట్టణ అధ్యక్షులు ఇడగొట్టి రెడ్డి శేఖర్ (డ్యాన్స్ రెడ్డెప్ప),బండి ఆనంద్, పద్మనాభం, గుణ శేఖర్,తమ్మిశెట్టి రామకృష్ణ, రాజా, హెడ్మాష్టర్‌రెడ్డెప్ప, పల్లపురమేష్,మేస్త్రిలు,శ్రీనివాసులు,నిమ్మనపల్లె సుధా కర్,శ్రీనివాసులు,హొటల్‌శంకర,రేపన నాగరాజు, రేపన నాగేంద్ర, పూజారి అంజి,వాల్మీకి సంఘం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు పులి శ్రీనివాసులు వడ్డెర కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా క్షత్రియ సంక్రాంతి సంబరాలు



రాజంపేట,మేజర్‌న్యూస్ : కువైట్‌లో వఫ్రా అతిథి గృహంలో క్షత్రియులు శుక్రవారం క్షత్రియ సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.సంక్రాతి సంబరాలలో భాగంగా భోగి మంటలు, ముగ్గుల పోటీలు చిన్నపిల్లల ఆటల పోటీలు గొబ్బెమ్మ,చెక్కభజన, కోలాటం కట్టి వరస కార్యక్రమాలతో ఉల్లాసంగా, ఉత్సాహంగా, ఆనందోత్సవాల నడుమ గడిపిన 850 క్షత్రియ కుటుంబసభ్యులకి బంధు మిత్రులకి పేరుపేరునా హృదయ పూర్వక ధన్యవాదములు తెలియ జేసారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగను పురస్కరించుకొని క్షత్రియులమందరం ఒక చోట కలిసి సంబరాలు చేసు కొని ఆనందంగా గడిపడం ఒక మధుర అనుభూతిని కలిగించినదన్నారు .ఈ సంక్రాతి సంబరాలను విజయవంతం చేసిన క్షత్రియ సేవ సమితి క్షత్రియ కుటుంబసభ్యుల అందరికి కృతజ్ఞతలు తెలిపారు.



# ముక్కోటి ఏకాదశి సందర్భంగా శివాలయంలో ప్రత్యేక పూజలు



ములకలచెరువు,మేజర్‌న్యూస్ : తంబళ్లపల్లి నియోజకవర్గం మొలకల చెరువుమండలపరిధిలోనిరామా పురంలో వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆల యంలోప్రత్యేకపూజలు. ముక్కోటి ఏకా దశి సందర్భంగా రామాపురంలో ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలోప్రధాన అర్చకులు వరుణ్, గుడి ధర్మకర్త ఆనంద్ కిషోర్ మరియు కుటుంబ సభ్యులు పాల్గొని గుడికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసా దాలతో పాటు మంచి సౌకర్యాలు కల్పన చేశారు

## చీరలు పంపిణీ చేసిన మంత్రి సతీమణి హరిత

రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్: రాయచోటి పట్టణంలోని రాజుల కాలనీలో శనివారం టిడిపి నాయకురాలు లక్ష్మీదేవి ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా 300 మంది పేద మహిళలకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సతీమణి హరిత చేతుల మీదుగా చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హరిత మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళలకు అండగా నిలుస్తూ వారి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని, చంద్రబాబు నాయుడు అన్ని రంగాలలో మహిళలకు పెద్దపీట వేస్తూ వారి అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని మంత్రి రాంప్రసాద్ రెడ్డి సతీమణి హరిత అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా పేద మహిళలకు చీరలు పంపిణీ చేయడం అభినందనీయమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు లక్ష్మీదేవి, మాజీ జిల్లా మహిళా కార్యదర్శి సుజాత, పోలిశెట్టి సురేష్, నిక్షిత్, వెంకటసుబ్బయ్య, వెంకటరమణ, పల్లవి, అనిత, బుజ్జి, ఈశ్వరమ్మ, పార్వతి, నందిని, తదితరులు పాల్గొన్నారు.



## సిజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య**



తొండూరు, మేజర్‌న్యూస్ : తొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మల్లెల లో ఇంటింటా ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించి నీటి నిల్వలలో అబేట్ పిచికారి చేసి ప్రజలకు, మలేరియా, డెంగ్యూ వ్యాదుల గురించి అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమములో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లడుతూ ఆరోగ్య కార్యకర్తలు ప్రతి గ్రామాన్ని సందర్శించి జ్వరం ఉన్న వారికి రక్తపుతలు సేకరించి వారానికి రెండు సార్లు ల్యాబ్ అందజేయాలని, ప్రతి శుక్రవారం తప్పని సరిగా డ్రైడే పాటించాలని, ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజలకు ఎవ్వరికైనా జ్వరం వచ్చినట్లు అయితే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి రక్త పరీక్షలు చేయించాకోవాలని, నీటి తోట్లు, నీటి డ్రమ్ములు పై మూతలు ఉంచాలని, దోమకాటు కు గురి కాకుండా దోమ తెరలు వాడాలని, దోమ కాటు వలన మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు వస్తాయి కాబట్టి జాగ్రత్తలు పాటించాలి అని సిద్దయ్య అన్నారు. ఈ కార్యక్రమములో ఆరోగ్య కార్యకర్త వరలక్ష్మి ఆశా కార్యకర్తలు సరళ, జ్యోతి పాల్గొన్నారు.

## అద్దాల మరి మాజీ సర్పంచ్ భౌతిక కాయానికి రాజకీయ ప్రముఖుల నివాళులు



చక్రాయపేట,మేజర్‌న్యూస్: అద్దాల మరి మాజీ సర్పంచ్ గాజులపల్లి రామసుబ్బారెడ్డి అనారోగ్యం కారణంగా మృతి చెందారు విషయం తెలుసుకున్న రాజ్యసభ మాజీ సభ్యులు డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. రామసుబ్బారెడ్డి సౌమ్యుడు మిత భాషి విలువలతో జీవించిన నాయకుడన్నారు రామసుబ్బారెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థించారు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగారెడ్డి సతీష్ కుమార్ రెడ్డి, టిడిపి నాయకుడు మాజీ ఎమ్మెల్సీ మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, కర్నాటి నాగభూషణ్ రెడ్డి, లోమడ భాస్కర్ రెడ్డి, రోహన్ నాగిరెడ్డి, అద్దాలమరి సర్పంచ్ మల్లికార్జున రెడ్డి, అయ్యవారి పల్లె రామాగంగి రెడ్డి పలువురు ఆయన భౌతికకాయానికి శ్రద్ధాంజలి ఘటించారు.

## ఆవుల వెంకటేశ్వర్లుకు వైవీయూ డాక్టరేట్ ఆచార్య డాక్టర్ కే కృష్ణారెడ్డి



కడప ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్: వైవీయూ పీజీ కళాశాల అప్లైడ్ మ్యాథమ్యాటిక్స్ స్కాలర్ ఆవుల వెంకటేశ్వర్లుకు యోగి వేమన విశ్వవిద్యాలయం డాక్టరేట్‌ను ప్రకటించింది. అప్లైడ్ మ్యాథమెటిక్స్ విభాగ సహ ఆచార్యులు డాక్టర్ ఎస్. సునీత పర్యవేక్షణలో " థిరిటికల్ ఇన్వెస్టిగేషన్ ఆఫ్ ద క్యారెక్టర్ స్టిక్స్ ఆఫ్ హీట్ అండ్ మాస్ ట్రాన్స్ఫర్ ఆన్ వేరియస్ హైబ్రిడ్ నానో ఫ్లూయిడ్స్ ఓవర్ ఏ స్పేర్ బై యూజింగ్ స్టాటిస్టికల్ టూల్స్ " అనే అంశంపై పరిశోధన చేసి సిద్ధాంత గ్రంథం విశ్వవిద్యాలయానికి సమర్పించారు. ఆవుల వెంకటేశ్వర్లు కు డాక్టరేట్ సర్టిఫికెట్ ను వైవీయూ పరీక్షల నిర్వహణ అధికారి ఆచార్య కెఎస్వీ కృష్ణారావు జారీ చేశారు. పరిశోధకుడు రాసిన పరిశోధనా పత్రాలు పలు జర్నల్స్ లో ప్రచురితమయ్యాయి. డాక్టరేట్ అందుకున్న సందర్భంగా ఆవుల వెంకటేశ్వర్లును, గైడ్ డా.ఎస్.సునీత ను ఉపకులపతి ఆచార్య కె. కృష్ణారెడ్డి, ప్రిన్సిపల్ ఆచార్య ఎస్. రఘునాథ్ రెడ్డి,కులసచివులు ఆచార్య పి పద్మ అప్లైడ్ మ్యాథమెటిక్స్ విభాగ అధ్యాపకులు పరిశోధక విద్యార్థులు అభినందించారు.

## చక్రాయపేట వైకాపా మండల అధ్యక్షుడిగా బెల్లం ప్రవీణ్ కుమార్ రెడ్డి



చక్రాయపేట, మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా మరొకసారి అధిష్టానం బెల్లం ప్రవీణ్ కుమార్ రెడ్డిని నియమించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన క్రమశిక్షణ కలిగిన వారికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా నిలబడుతుందని దానికి సాక్ష్యం నేనేనని అన్నారు. తనపై నమ్మకంతో మరొకసారి తనను మండలాధ్యక్షుడిగా నియమించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, కడప పార్లమెంటు సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డికి, వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సింగారెడ్డి సతీష్ కుమార్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తనపై పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పని చేస్తానని కార్యకర్తల సమస్యలను అధిష్టానం దృష్టికి తీసుకు వెళ్లేందుకు కృషి చేస్తానని అన్నారు. ఆయనకు ఈ పదవి రావడంతో మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## గోకులాలను ప్రారంభించిన ఎంపిడిఓ మహబూబ్ బీ



కలసపాడు, మేజర్‌న్యూస్ : ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా (చంద్రన్న స్వయం ఉపాధి) పేరున కలసపాడు మండలంలోని మినీ గోకులాలను లింగారెడ్డి పల్లె, సిద్ధ మూర్తి పల్లె, కలసపాడు, చింతల పల్లె, పెండ్లి మరి గ్రామపంచాయతీలలో మినీ గోకులాలను శనివారం ఎంపీడీవో మహబూబ్ బీ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మినీ గోకులాల యొక్క ముఖ్య ఉద్దేశాలను వివరించి అవగాహన కల్పించారు. కలసపాడు మండలంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందని ప్రభుత్వం ఇచ్చే సహకారాన్ని సద్వినియోగం చేసుకొని రైతులు అభివృద్ధి వైపు నడవాలని పిలుపునిచ్చారు. మండలంలోని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పశువుల షెడ్డు కు 2లక్షల 30 వేల రూపాయలు నిధులు మంజూరు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఈసీ, టీఏలు, ఎఫ్ఏలు ఉపాధి హామీ కూలీలు రైతులు తెలుగుదేశం నాయకులు పంచాయతి కార్యదర్శులు కలసపాడు సర్పంచి శివలీల. ప్రజలు పాల్గొన్నారు.

## వైకాపా లింగాల మండల కన్వీనర్‌గా బాబు రెడ్డి ఎన్నిక



లింగాల, మేజర్‌న్యూస్: లింగాల మండలంలోని వైసీపీ మండల కన్వీనర్‌గా ఏకగ్రీవంగా అంబకపల్లి గ్రామానికి చెందిన వెంగల్ రెడ్డి బాబు రెడ్డిని లింగాల మండల్ కన్వీనర్‌గా నియమించారు. లింగాల వైసిపి మండల కన్వీనర్ బాబురెడ్డి మాట్లాడుతూ వైఎస్ కుటుంబ సభ్యులకు వైయస్ ఎంపీ అవినాష్ రెడ్డికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ బాధ్యత నా మీద పెట్టినందుకు వాళ్ల కుటుంబానికి వైయస్సార్ సిపి పార్టీకి నేను ఎప్పటికీ రుణపడి ఉంటానని ఆయన అన్నారు.లింగాల మండల నాయకులకు వైసీపీ కార్యకర్తలకు లింగాల మండల కన్వీనర్‌గా ఎన్నుకున్నందుకు ఎల్లవేళలా అందరికీ అందుబాటులో ఉండి విధులు నిర్వహిస్తానని ఆయన అన్నారు.

## క్రికెట్ పోటీలో విజయం సాధించిన వారికి బహుమతులు ప్రధానం:ఎస్ఎఫ్ఐ



జమ్మలమడుగు మేజర్‌న్యూస్: ఎస్ఎఫ్ఐ (భారత విద్యార్థి ఫెడరేషన్) ఆధ్వర్యంలో విద్యార్థులకు డిసెంబర్ 30వ తారీఖున ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ , ప్రైవేటు జూనియర్ కళాశాల విద్యార్థులకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగిందని ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా సహాయ కార్యదర్శి ఏ.వినయ్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఈ టోర్నమెంట్ లో విజేతలకు మెడల్స్ , కప్స్‌ను మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ మోరె లక్ష్మణ్ రావు ముఖ్యంగా అతిథిగా హాజరై వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా ముఖ్యమని వారి యొక్క మానసిక కులాసానికి ఆనందంగా కలిగించే లాగా శరీర అభివృద్ధిని ఒత్తిడికి లోను కాకుండా జ్ఞాపక శక్తిని పెంపొందించడానికి వీలుగా విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ విద్యార్థుల కోసం ఇలా క్రీడా పోటీలను నిర్వహించడం పట్ల అభినందించాల్సిన విషయం అని తెలిపారు. అనంతరం ఆడిన ప్రతి ఒక్క ప్లేయర్ కి మెడల్స్ వేసి ఇరుజట్ల కళాశాలలకు టోర్నమెంట్ ట్రోఫీ కప్పును అందించడం జరిగిందని తెలిపారు.ప్రతి ఒక్క విద్యార్థిలో ఉన్న క్రీడా టాలెంట్ అనేది బయటికి వస్తుందని వారిని భవిష్యత్తులో జిల్లా స్థాయిలో కూడా పెద్ద పెద్ద టోర్నమెంట్లలో ఆడే విధంగా కొన్ని టెక్నికులు గల్లి స్థాయి క్రీడలను నుంచి నేర్చుకోవచ్చన్నారు. కార్యక్రమంలో పవన్, ఇర్ఫాన్, ఖాదర్, నరేంద్ర, నాగేంద్ర, ఇషాద్, చింటూ, ఎస్ఎఫ్ఐ నాయకులు కళాశాల యాజమాన్యం, విద్యార్థులు, క్రీడ సభ్యులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్

**అంగన్వాడి వర్కర్స్ యూనియన్ ఫెడరేషన్**



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్: పట్టణంలో స్థానిక అంగనవాడి వర్కర్స్ యూనియన్ అనుబంధం సీఐటీయూ విస్తృత సమావేశం నిర్వహించడం జరిగిందనీ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి మనోహర్, కార్యదర్శి సత్యనారాయణ తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిఐటియు అనుబంధం అంగన్వాడి వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బారవమ్మా హాజరు కావడం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు అంగన్వాడి వర్కర్స్ యూనియన్ సమ్మెలోకి వచ్చి మీ సమస్యలను కూటమి ప్రభుత్వం రాగానే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. 7నెలలు గడుస్తున్న ఇంతవరకు కూటమి ప్రభుత్వం అంగన్వాడి వర్కర్స్ కు వేతనాలు పెంచకుండా పెండింగ్ లోనే ఉన్నటువంటి బిల్లులను విడుదల చేయకుండా ఉందన్నారు దాదాపు ఈ రాష్ట్రంలో 5,605 సెంటర్లు మినీ అంగన్వాడి సెంటర్ లుగా నడుస్తున్నాయని సెంటర్లకు హెల్పర్ లేకపోయినా వర్కర్ పని చేస్తున్నారు. చాలా గ్రామాలలో గర్భిణీలు బాలింతలు చిన్నపిల్లలకు ఆహారాన్ని వండి పెట్టడం ప్రీస్కూల్ నడపడం వంటి అనేక సేవలందిస్తున్నారు. మినీ వర్కర్లు ఆయా ప్రాంతాలలో కూడా లబ్ధిదారులకు ఆహారాన్ని అందిస్తున్న వారి కష్టాన్ని ఈ ప్రభుత్వం గుర్తించలేదన్నారు. కావున వారందరిని గుర్తించి అంగన్వాడి కార్యకర్తలకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బి.లక్ష్మీదేవి,ఆర్.లక్ష్మీదేవి అనంతరం అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు.అంగన్వాడి వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు భాగ్యమ్మ, లక్ష్మీదేవి, గౌరవాధ్యక్షుడు జి.ఏసుదాసు మరియు 18 మందితో నూతన అంగన్వాడి వర్కర్స్ యూనియన్ కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు సలీమా,కళావతి,వరలక్ష్మి,కుసుమావతమ్మ అలాగే పట్టణ కార్యదర్శి దాసరి విజయ్ ఉపాధ్యక్షులు ఏ వినయ్ కుమార్, విజయ్ కుమార్, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాలు అందరూ పాల్గొన్నారు.

# వద్దే ఓబన్నకు ఘన నివాళులు



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్: స్వాతంత్ర్య సమరయోధుడు వద్దే ఓబన్న జయంతి సందర్భంగా శనివారం నాలుగు రోడ్ల కూడలిలో వడ్డెర సేవా సమితి సంఘం, బీసీ సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు వడ్డెర, బిసి సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతు స్వాతంత్రం కోసం ఆంగ్లేయులతో పోరాటం చేసిన ప్రముఖ వ్యక్తులలో వద్దే ఓబన్న ఒకరని ఆనాడు స్వాతంత్రం కోసం అల్లూరి సీతారామరాజు తో కలిసి వడ్డెర ఓబన్న కూడా ఉద్యమంలో పాల్గొన్నారన్నారు. బ్రిటిష్ వారికి నిద్రలేకుండా చేసి భారత ప్రజల స్వాతంత్రం కోసం కృషిచేసి వీరమరణం పొందిన వ్యక్తి వడ్డెర ఓబన్న అని కొనియాడారు. జనసేన జమ్మలమడుగు నియోజకవర్గ కోఆర్డినేటర్ జగదీష్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు వద్దే ఓబన్న జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని, భావితరాల వారికి ఆయన పోరాట ప్రతిమలు తెలియజేయాలని అన్నారు. ఈ సందర్భంగా జై భీమ్ పార్టీ నాయకుడు చంద్రశేఖర్ మాట్లాడుతు వద్దే ఓబన్న ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆనాటి ఉద్యమకారుల చరిత్రను ప్రతీ ఒక్కరు తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో వడ్డెర, బీసీ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు పాల్గొన్నారు.

# మినీ గోకులం షెడ్లు ప్రారంభం



చెన్నూరు, మేజర్‌న్యూస్ : పాడి రైతుల కోసం కూటమి ప్రభుత్వం మినీ గోకులం షెడ్లను ఏర్పాటు చేసిందని టీడీపీ మండలాధ్యక్షుడు కల్లూరు విజయ భాస్కర్ రెడ్డి,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఇందిరెడ్డి శివారెడ్డిలు అన్నారు.మండలంలోని శివాలపల్లి గ్రామ పంచాయతీలోని గోపవరంలో 2, ముండ్లపల్లి పంచాయతీలో 1 ఉపాధిహామీ పథకం, పశుసంవర్ధక శాఖ సమన్వయంతో నిర్మించిన మినీ గోకులం షెడ్లను ఏపిఓ శైలజ ఆధ్వర్యంలో టీడీపీ నేతల చేత ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాకతో రైతులకు మంచి రోజులు వచ్చాయన్నారు.పశువులకు షెల్టర్ కల్పించేందుకు మినీ గోకులం పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు,ఉపాధి సిబ్బంది,స్థానిక టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అనాధ పిల్లలకు బట్టలు పంపిణీ

## మనఊరి సేవ సమితి టెస్ట్ చైర్మన్ శీలం శ్రీనివాసులు



కమలాపురం మేజర్‌న్యూస్ : మన ఊరు సేవా సమితి అధ్యక్షులు శీలం శ్రీనివాసులు కుమార్తె శీలం పూజిత జన్మదినం సందర్భంగా పేదవారికి అనాధలకు బట్టలు పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు మన ఊరి సేవా సమితి ట్రస్ట్ చైర్మన్ శ్రీనివాసులు తెలిపారు ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తన కుమార్తె పుట్టినరోజు సందర్భంగా పేదవారికి సహాయం చేయాలని ఉద్దేశంతో ఏదో కార్యక్రమం చేపడుతున్నామన్నారు ఈ సంవత్సరం పైడిమన్ కానీ సమీపంలో ఉన్న నిరుపేద కుటుంబాలకు పిల్లలకు బట్టలు పంపిణీ కార్యక్రమం చేపట్టానన్నారు అనాధలకు సహాయం చేయడంలో ఎంతో తృప్తి కలుగుతుందని ప్రతి సంవత్సరము ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తానని ఆయన తెలిపారు.

# ప్రైమ్ హాస్పిటల్ అధినేత డాక్టర్ మహేష్ బృంగి వైద్యుల సేవలు అభినందనీయం

## ఘనంగా సన్మానించిన తెలుగు జర్నలిస్ట్ ఫోరం



కడప సిటీ, మేజర్‌న్యూస్ : కరోనా కష్టకాలంలోనే కాక అత్యవసర సమయాలలో రాత్రి పగలకు అనే తేడా లేకుండా వైద్యులు చేసే సేవలు అభినందనీయమని తెలుగు జర్నలిస్టు ఫోరం జిల్లా అధ్యక్షులు ఉప్పు శ్రీకాంత్ రాయల్ తెలిపారు. నగరంలోని వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్‌లో సంక్రాంతి సంబరాల సందర్భంగా ప్రముఖ వైద్యులకు దుశ్యాలవాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా "ఉప్పు శ్రీకాంత్ రాయల్ మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో ప్రజల ప్రాణాలను రక్షించిన ఘనత వైద్యులకే చెందుతుందని ఆయన తెలిపారు. జర్నలిస్టులకు ప్రమాద సంఘటనలు జరుగుతే ప్రభుత్వం నుండి వచ్చే ప్రమాద బీమా 10 లక్షల రూపాయలు యూనియన్ తరపున పోరాడి జర్నలిస్టులకు అందించేందుకు ముందుంటామని తెలిపారు. జిల్లా కో కన్వీనర్ పి.కృష్ణమూర్తి మాట్లాడుతూ అత్యవసర సమయాలలో ప్రజల ఆరోగ్యానికి వెన్నుదన్నుగా నిలబడి సేవలందించే ఘనత వైద్యులకే దక్కుతుందన్నారు. జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కన్వీనర్ "బండారు కిషోర్ కుమార్" మాట్లాడుతూ వైద్యులను నారాయణో హరి అంటే ప్రాణాపాయ స్థితిలో ఉన్న ప్రజలకి సకాలంలో వైద్య సేవలను అందించి ప్రజలను ప్రాణాలను కాపాడడంలో దేవుని స్థానం పొందారని తెలిపారు. అనంతరం వైయస్సార్ ప్రెస్ క్లబ్ లక్ష్మనాథ్ రెడ్డి మాట్లాడుతూ తెలుగు జర్నలిస్ట్ చేస్తున్న సేవలు హర్షించదగ్గ విషయం అన్నారు. ఇలాంటి మరిన్ని సేవలు చేయాలని కోరారు. అలాగే కో కన్వీనర్ బి రామచంద్ర, ప్రింట్ మీడియా సీనియర్ జర్నలిస్టు చంద్ర ఓబులయ్య లు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం ఆరోగ్యమే ప్రధానమని తెలుగు జర్నలిస్టు ఫోరం లక్ష్మమని ఆయన తెలిపారు. ప్రముఖ వైద్యులు మాట్లాడుతూ రాజంపట్ల తెలుగు ఫెడరేషన్ జర్నలిస్టులు ఎన్నో సేవా కార్యక్రమాలతో పాటు జర్నలిస్టుల పట్ల కూడా అంకితభావంతో పనిచేస్తున్నారని ఆ వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పద్మావతి వోల్టేజ్ హెూమ్ నిర్వాహకులు రాంబాబు ప్రముఖ వైద్యులు,ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# సింహాద్రిపురం మండల అధ్యక్షునిగా శ్రీకాంత్ రెడ్డి



సింహాద్రిపురం, మేజర్‌న్యూస్ : సింహాద్రిపురం మండల అధ్యక్షుడిగా శ్రీకాంత్ రెడ్డిని వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైకాపా కేంద్ర పార్టీ కార్యాలయం నియామకాలు జారీ చేసింది . శ్రీకాంత్ రెడ్డి పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ పార్టీ పటిష్టతకు ఎంతగానో కృషి చేశారు. ఆయన నియామకం పట్ల సింహాద్రిపురం మండలంలోని నాయకులు, పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో రెండవసారి వైసీపీ సింహాద్రిపురం మండల అధ్యక్షుడిగా నియమించినందుకు మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి, కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి, వైయస్ కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నాపై నమ్మకంతో పార్టీ పదవీ కట్టబెట్టినందుకు పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# కోలాటం బృందానికి బహుమతి ఇచ్చిన వేలూరు



పులివెందుల అర్బన్, మేజర్ న్యూస్ : పులివెందుల పట్టణంలోని రాణి తోపులో చిరుధాన్యాలతో ఆరోగ్యం పదిలం అనే కార్యక్రమాన్ని సిరి సంజీవిని ద మిల్లెట్స్ కేఫ్ ప్రొపరేటర్ ప్రమీల రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చెర్లోపల్లె గ్రామం బృందం చే కోలాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కోలాటం బృందానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి వేలూరు శ్రీనివాసరెడ్డి 1116 రూపాయలు నగదును బృందానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి సాంప్రదాయ కార్యక్రమాలు కనుమరుగైపోతున్నాయని అలాంటి తరుణంలో ఈ కోలాటం ఎంతో ఆనందం కలిగించిందన్నారు.

# నేడు ఉచిత వైద్య శిబిరం

బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు నేడు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలుగుదేశం నాయకులు తెలిపారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి సర్పంచ్ చిలమల లక్ష్మీదేవి ఆమె భర్త తెలుగుదేశం నాయకులు చిలమల నారాయణ, పుట్ట ప్రభాకర్ యాదవ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. హెూలీ స్టిక్ హాస్పిటల్స్ వారు ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎండి నవీద్ అహమద్ హైదరాబాద్, డాక్టర్ టి జయ ప్రకాష్ ఎండి పూలమానలజి , షామిలి రెడ్డి గైనకాలజిస్ట్ స్త్రీవైద్య నిపుణురాలు ప్రతి ఒక్కరు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాల్సినది కోరుచున్నాము.

# పురుగుల మందుతాగి మృతి చెందిన వెంకటేష్

పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల మండలం, సిద్దన కిచ్చాయపల్లి గ్రామ నివాసి అయిన తమ్మిశెట్టి పెద్ద వెంకటేష్ తన భార్య చనిపోయినప్పటి నుండి మనోవేదనకి గురై ఈనెల 10వ తేది శుక్రవారం ఉదయం పురుగుల మందు తాగినందున అతని కుమారుడు, బంధువులు అతనిని పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా వైద్య సిబ్బంది సలహా మేరకు కడప రిమ్స్ ఆసుపత్రి కి తీసుకెళ్లడం జరిగింది. రిమ్స్ లో చికిత్స పొందుతూ శుక్రవారం సాయంత్రం మృతి చెందడం జరిగినది. శనివారం వెంకటేష్ కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోరుమామిళ్ల ఎస్సై కొండారెడ్డి ఉత్తర్వుల మేరకు ఏఎస్ఐ మూర్తి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# గోకులాల ప్రారంభోత్సవాలు



కలసపాడు, మేజర్‌న్యూస్ కలసపాడు మండలంలో 23 గోకులాలు మంజూరు అయ్యాయని అందులో ప్రస్తుతం 13 గోకులాలు 9 పంచాయతీలలో పూర్తి కాబడినవిని వాటిని ప్రారంభోత్సవం ఎంపీ ఎమ్మెల్యేల, ఎంపీ మరియు మల్సీ ద్వారా అదేవిధంగా స్థానిక ప్రజాప్రతినిధుల ద్వారా జడ్పిటిసి, ఎంపీపీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు మెంబర్లతో ప్రారంభించామని ఎంపీడీవో మహబూబ్ బీ తెలిపారు. మరి కొన్ని 12వ తేదీలలో చింతలపల్లె, శంఖవరం, పిడుగుపల్లె,పెండ్లిమర్రి, మహానంది పల్లె,తెల్లపాడు కలసపాడు మరియు లింగారెడ్డి పల్లె తదితర పంచాయతీల్లో గోకులాలు ప్రారంభిస్తున్నట్లు ఆమె తెలిపారు ఈ కార్యక్రమానికి అందరూ పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరడమైనది.

## పోలేరమ్మ అమ్మవారి ఆలయమునకు చుట్టూ వైపుల రేకుల షెడ్డు వేయించిన దాతలకు సన్మానం



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారిమఠంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం ఆలయానికి కిలోమీటరు దూరంలో ఉన్న ఆనాడు శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి చేత నిప్పు తెప్పించిన శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి ఆలయం చుట్టూ వైపుల రేకుల షెడ్డు ను బళ్లారి వాస్తవ్యులు ఉచితంగా కట్టించిన భీమినేని రంగయ్య, భీమినేని విష్ణువర్ధన్, భీమినేని ప్రసాద్, భీమినేని భాస్కర్ నాయుడు, సోంపల్లి రమేష్, మోదుపల్లి సుబ్బరాయుడు, బళ్లారి వాస్తవ్యులు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం పిట్ పర్సన్ శంకర్ బాలాజీ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు. వారిని శాలువాతో సన్మానించారు. దాతలకు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి ఆశీస్సులు వారికి ఉండాలని కోరారు.

## గండి క్షేత్రంలో నిత్యాన్నదాన పథకానికి 50వేలు విరాళం



చక్రాయపేట, మేజర్ న్యూస్: రాయలసీమలో ప్రసిద్ధిగాంచిన గండి క్షేత్రం శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి కడపకు చెందిన కే పవన్ కళ్యాణ్ వారి తల్లిదండ్రులు ఆనంద్ బాబు ఆయన సతీమణి వనిత కుటుంబ సభ్యుల చేతుల మీదుగా 50వేల రూపాయలను విరాళంగా ఇచ్చారు. అందుకు సంబంధించిన చెక్కును గండి ఆలయ సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణ అధికారి వెంకటసుబ్బయ్యకు అందజేశారు. దాతలకు ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామి ప్రత్యేక పూజలు చేపించి వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి తమ వంతు సహాయంగా ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ కల్లూరు వెంకటస్వామి ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మినీ గోకులాలను ప్రారంభించిన-భూపేష్ రెడ్డి




యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : పాడి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని కడప ఎన్డీఏ పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని పెదనపాడు, తుమ్మలపల్లె గ్రామలల్లో మినీ గోకులాల షెడ్డును భూపేష్ రెడ్డి ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభు త్వం అమలు చేస్తున్న మినీ గోకులాల షెడ్ల నిర్మాణాలు పాడి రైతులకు వరం లాంటిదని అన్నారు. పాడి రైతులకు చంద్రబాబు చేయూత ఇస్తున్నారని అన్నారు.వల్లెలకు పూర్వ వైభవం దిశగా రైతుల జీవన ప్రమాణాలు పెంచేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కూటమి ఇన్చార్జ్ తప్పెట్ల మధుసూదన్ రెడ్డి, మండల కన్వీనర్ మేకల మోహన్ రెడ్డి ఎంపీడీవో వెంకటరమణయ్య గ్రామ మాజీ సర్పంచ్ శివారెడ్డి, కూటమి నాయకులు కత్తి ప్రతాపరెడ్డి, జంగం రెడ్డి,సుధాకర్ లతోపాటు ఇతరులు పాల్గొన్నారు.

## పాడి రైతుల సంక్షేమం కోసమే మినీ గోకులాలు

### మండల పరిశీలకుడు రఘునాథరెడ్డి



వేంపల్లి, మేజర్‌న్యూస్: పాడి రైతుల సంక్షేమం కోసమే మినీ గోకులాలను ప్రారంభిస్తున్నామని వేంపల్లి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మినీ గోకులాలు (పశువుల పాక)ను కుప్పాలపల్లి, అలిరెడ్డి పల్లె గ్రామాల్లో ఆయన ప్రారంభించారు. మండల వ్యాప్తంగా పూర్తయిన 15 మినీ గోకులాలను తిరిగి ప్రారంభించారు. ఈ సందర్భంగా రఘునాథ రెడ్డి మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాడి రైతుల సంక్షేమాభివృద్ధి కోసం చర్యలు చేపట్టిందని మినీ గోకులం షెడ్ల నిర్మాణంకు శ్రీకారం చుట్టిందన్నారు. గ్రామాల్లో పశుపోషణ కోళ్లు గొర్రెలు మేకల పెంపకానికి మెరుగైన వసతి కల్పిస్తూ పెంపకందార్లును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. పశువుల నివాసానికి కొద్దిపాటి స్థలం ఉంటే మినీ గోకులం పేరిట షెడ్యూల్ నిర్మించుకునేందుకు అధికారులు సహకరిస్తారని అన్నారు. ఇటీవల పశుసంవర్ధక శాఖ అధికారులు గోకులం ఎంపిక ప్రక్రియకు చర్యలు చేపట్టడంతో పశుపోషకులు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. అనంతరం వైయస్సార్ పార్క్ సమీపంలో ఉన్న హరిజనవాడలో క్రికెట్ టోర్నమెంటును ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ సింగారెడ్డి రామముని రెడ్డి, షబ్బీర్ వలి, కుమ్మరంపల్లి భాస్కర్ రెడ్డి, మహ్మద్, శీను, దక్కా రమేష్, వేమకుమార్, రెడ్డి,భద్ర, అలిరెడ్డి పల్లి బాల వెంకట రెడ్డి,జనసేనా నాయకుడు రవి తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్సీపి మండల అధ్యక్షునిగా దుగ్గిరెడ్డి మురళీమోహన్ రెడ్డి



ఖాజీపేట, మేజర్‌న్యూస్: వైయస్సార్సిపి ఖాజీపేట మండల అధ్యక్షునిగా దుగ్గిరెడ్డి మురళీ మోహన్ రెడ్డిని నియమించినట్లు పార్టీ అధిష్టానం ప్రకటనలో తెలిపింది. దుగ్గిరెడ్డి మురళీమోహన్ రెడ్డి ఖాజీపేట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా ఎన్నిక కావడం ఇది మూడవసారి. ఈ సందర్భంగా దుగ్గిరెడ్డి మురళీమోహన్ రెడ్డి మాట్లాడుతూ తన పట్ల నమ్మకంతో మూడో సారి ఈ పదవిని అప్పగించిందని పార్టీ ఆదేశానుసారం పార్టీ అప్పగించిన పదవిని బాధ్యతగా భావిస్తూ ఖాజీపేట మండలంలో పార్టీ శ్రేణులను అందరినీ సమన్వయపరచుకుంటూ పార్టీ బలోపేతానికి నా వంతు కృషి చేస్తానని అలాగే తనపై నమ్మకంతో వైయస్ఆర్సీపీ మండల అధ్యక్షునిగా నియమించిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి జిల్లా పార్లమెంటరీ అధ్యక్షులు సురేష్ బాబు లకు కృతజ్ఞతలు తెలుపుతూ ప్రత్యేకించి మండల అధ్యక్షునిగా నియమించుటకు సహకరించిన మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మండల అధ్యక్షుడిగా చంద్రబాబు రెడ్డి



వేంపల్లి, మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా ఏపీఐఐసీ మాజీ డైరెక్టర్ కల్లూరి చంద్రబాబు రెడ్డిని వైసిపి అధిష్టానం మరొకసారి నియమించింది. తనపై నమ్మకం ఉంచి తనను మరో సారి కన్వీనర్ గా నియమించినందుకు మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డికి, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి, వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సతీష్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తనకు ఈ పదవి రావడంతో ఆయన అనుచర వర్గంతో పాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పండుగ పూట కేసుల్లో ఇరుక్కొని ఇబ్బందులు పడవద్దు

### కోడి పందెములు, గ్యాంబ్లింగ్‌లు వద్దు

ముద్దనూరు, మేజర్‌న్యూస్: సంక్రాంతి పండుగ పూట కోడి పందెములు, గ్యాంబ్లింగ్‌లను ఆడేందుకు వెళ్లి అనవసరంగా పండగ పూట కేసుల్లో ఇరుక్కొని ఇబ్బందులు పడవద్దని ముద్దనూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ దస్తగిరి తెలిపారు. కొంతమంది వ్యక్తులు పర్మిషన్ తీసుకున్నామని చెప్పి మిమ్మల్ని మోసగించే ప్రయత్నం చేస్తారని అలాంటి వారి మాటలు విని మోసపోవద్దని వివరించారు. ఒకవేళ అలాంటి వారి మాటలు వింటే అనవసరంగా కేసుల్లో చిక్కుకున్నట్లు అవుతుందని అలా కేసుల్లో ఇరుక్కొని మీరు మీ కుటుంబాలను ఇబ్బందులకు గురి కానివ్వ వద్దని తెలిపారు. పండుగనే అవకాశంగా తీసుకొని కోడి పందెములు, గ్యాంబ్లింగ్ లు తదితర ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడ కూడదన్నారు. అలా పాల్పడితే చట్టపరంగా కఠినమైన చర్యలు తప్పవని జాగ్రత్తగా ఉండాలన్నారు. మండలంలో మఫ్టీ లోను, యూనిఫాంలోనూ పోలీస్ వారిని స్పెషల్ పార్టీలు, రూట్ మొబైల్స్ గా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎక్కడ ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరిగినా తమకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. పండగ పూట కేసుల్లో ఇరుక్కోకుండా జాగ్రత్తగా ఉండాలని సీఐ దస్తగిరి వివరించడం జరిగింది.

## ఆర్గానిక్ ఆహారంతో ఆరోగ్యం పదిలం



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్: పులివెందుల పట్టణంలోని అంబకపల్లి రోడ్డు సమీపంలోని రాణి వనంలో ఈట్ ఫుడ్ కోర్టు లో శనివారం ఆర్గానిక్, మిల్లెట్స్ తో తయారుచేసిన వంటకాల ప్రదర్శనను నిర్వహించారు. ఈ సందర్భంగా మిల్లెట్స్ ప్రదర్శనను రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి వేలూరు శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్గానిక్ తో పండించిన పంటల ధాన్యాలు తినడంతో ఆరోగ్యం పదిలంగా ఉంటుందని ఆయన అన్నారు. పూర్వము మన పెద్దలు కొర్రలు, అంటూ కొర్రలు, రాగులు, సొద్దలు, జొన్నలు, సాములు, ఊదలు వంటి చిరుధాన్యాలతో చేసిన వంటకాలు తిని 100 సంవత్సరాలు పైన బ్రతికిన వారు ఇంకా ఉన్నారన్నారు. ఈ ఆధునిక కాలంలో రసాయనిక ఎరువులు వేసి పండించిన ఆహార పదార్థాలు తిని అనారోగ్య పాలు అవుతున్నామన్నారు. రైతులు కూడా ఆర్గానిక్ పంటలు వైపే దృష్టి సాగించాలనపంటలు అన్నారు. శ్రీలక్ష్మి బాలాజీ ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రం అంకుల్ గారి పల్లె గ్రామానికి చెందిన ఉదయ్ కృష్ణారెడ్డి తయారుచేసిన కషాయాలను, జీవన ఎరువులను, ఆయన పరిశీలించారు. అనంతరం సిరి సంజీవిని మినిట్స్ కేఫ్ ను ఆయన పరిశీలించి వారు తయారుచేసిన వంటకాలను రుచి చూసారు. ఇలాంటి వంటకాలు తినడం వల్ల ఆరోగ్యం పదిలంగా ఉంటుందని, బిపి, షుగర్, లాంటి వ్యాధులు దరిచేరమన్నారు. ప్రతి ఒక్కరూ ఇలాంటి ఆహారాలు అలవాటు చేసుకోవాలని ఆయన తెలిపారు.

## మినీ గోకులంను ప్రారంభించిన భూపేష్ రెడ్డి



ముద్దనూరు, మేజర్‌న్యూస్:ముద్దనూరు మండలంలోని నొస్సంవారిపల్లె గ్రామంలో నిర్మించిన మినీ గోకులం ను తెలుగుదేశం పార్టీ జమ్మలమడుగు నియోజకవర్గ ఇన్చార్జి భూపేష్ సుబ్బారామిరెడ్డి ప్రారంభించారు. ఉపాధి హామీ పథకంలో నిర్మించిన ఈ మినీ గోకులాల ప్రారంభోత్సవ కార్యక్రమం శనివారం జరిగిందని ముద్దనూరు ఎంపీడీవో ముకుందారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ పీ ఓ గంగయ్య, ఈ సి ఉజ్వల రెడ్డి, వెటర్నరీ డాక్టర్ హిమబిందు, పంచాయతీ కార్యదర్శి సౌభాగ్య లక్ష్మి, ఉపాధి హామీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.

# పంచలోహ కవచంలో దర్శనమిచ్చిన నరసింహ స్వామి ..!





బద్వేల్, మేజర్‌న్యూస్: బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని వల్లేర వారి పల్లె గ్రామంలో వెలిసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి పంచలోహ కవచంలో దర్శనమిచ్చారు. వివరాల్లోకి వెళితే మకరసంక్రాంతి పండుగ పురస్కరించుకొని వల్లెరవారి పల్లె గ్రామానికి చెందిన నల్లంనరసింహులు వీరి ధర్మ పత్ని లక్ష్మి నరసమ్మ వీరి కుమారుడు నల్లం. బాలకృష్ణ ఆర్మీ ధర్మపత్ని అర్చన స్వామి వారికి లక్ష 30 వేల రూపాయలు విలువ చేసే పంచ లోక కవచంతొడుగును చేయించారు. శనివారం పెంచలయ్య స్వామికి దాతలు అందజేయగా స్వామి పంచలోహ కవచాన్ని ఆలయవేద పండితుల ఆధ్వర్యంలో కవచ సంప్రోక్షణ కార్యక్రమం నిర్వహించినఅనంతరం పూరీజాది కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం స్వామి వారికి పంచలోహ కవచాన్ని అలంకరిచి భక్తులకు దర్శనం ఇచ్చారు.తదుపరి స్వామివారికి కవచం తయారుచేసిన కళాకారులు మాట్లాడుతూ ఇక్కడ ఉన్న స్వామి వారు ఎంతో మహిమగల వారు అని స్వామి వారిని దర్శించుకోవడం వలన సకాలంలో అనుకున్న కొని పనులు నెరవేరాయి అని అందుకోసం స్వామివారికి మేము పంచలోహ కవచమును చేయడం మా పూర్వజన్మ అదృష్టమని వారు కొనియాడారు. ఆలయ ప్రాంగణంలో మనస్ఫూర్తిగా స్వామివారిని నమ్మి స్వామివారికి మనం చేసే పూజలు చేయడం వలన ఎంతో ప్రయోజనం కలుగుతుందని స్వామివారిని పూజించడం వలన మాకు ఫలితం లభిస్తుందని తెలియజేశారు, అనంతరం కవచం తయార్ను చేసిన కళాకారులకు పెంచలయ్య స్వామి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు స్వామివారి పూజాది కార్యక్రమానంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించి, అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది అన్నదాన కార్యక్రమం కు సహకరించిన వారు వల్లెరవారి పల్లె గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు గ్రామ ప్రజలు పెద్దలు పాల్గొన్నారు.

# మల్లేల గ్రామంలో గోకులాలను ప్రారంభం

### ప్రజలకోసం పనిచేసే నాయకుడు దొరకడం రాష్ట్రానికి వరం: పులివెందుల ఇంచార్జ్ బిటెక్ రవి



తొండూరు,మేజర్‌న్యూస్: పులివెందుల నియోజకవర్గంలోని తొండూరు మండలంలోని మల్లేల గ్రామంలో గోకులాలను ప్రారంభించడం జరిగింది. ముందుచూపు, దూరదృష్టితో ప్రజలకోసం పనిచేసే నాయకుడు దొరకడం రాష్ట్రానికి వరం బిటెక్ రవి పేర్కొన్నారు. సంపద సృష్టి విధానంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టి, ముందుచూపుతో పనిచేస్తున్నారని, నిత్యం ప్రజలకోసం ఆలోచించే అటువంటి వ్యక్తి రాష్ట్రానికి నాయకుడు కావడం నిజంగా ఏపీకి వరం. కూటమి ప్రభుత్వం రైతులకోసం నిర్మించిన గోకులం షెడ్లను అధికారులు , తొండూరు మండల ఇన్చార్జి శివ మోహన్ రెడ్డి గారు, మల్లేల మాజీ సర్పంచ్ చింతకుంట నాగిరెడ్డి, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు పందిల్లపల్లి సూర్యనారాయణ రెడ్డి, టీడీపి కూటమి కుటుంబ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రారంభించడం జరిగిందన్నారు. తాజాగా ప్రారంభించిన గోకులం షెడ్లు, కోళ్ల పెంపకం కోసం కోళ్ళ ఫారాలు నిర్మించడం జరిగిందని, స్థానిక రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలి. రైతులు వ్యవసాయంలో వినూత్న విధానాలు అవలంభించాలి, నానాటికీ పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం సాయంతో సాగు చేపట్టాలని, తద్వారా అన్నదాతల ఆదాయం పెరుగుతుందన్నారు. కేవలం భూమినే నమ్ముకోకుండా, గేదెలు.. మేకలు.. కోళ్ల పెంపకం లాంటివి చేపట్టాలని, వాటికోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీపై రుణాలు ఇస్తుంది. ఇటువంటి వాటిని ఆచరణలో పెట్టడం ద్వారా రైతులు అదనపు ఆదాయార్జన దిశగా ఆలోచించాలి. గత ప్రభుత్వం ధాన్యం సేకరణలో కూడా అవినీతికి పాల్పడిందని, కూటమి ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు లేకుండా ధాన్యం కొనుగోళ్లు జరిపి, రైతులకు సకాలంలో డబ్బు చెల్లిస్తుంది. ప్రతి కుటుంబం ఆదాయం పెంచడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారు. అని కొనియాడారు.

# శాస్త్రీయ పద్ధతిలో లేగ దూడలను పెంచాలి

### డిఏహెచ్ఓ డాక్టర్ శారదమ్మ





చెన్నూరు మేజర్ న్యూస్: పాడి రైతులు శాస్త్రీయ పద్ధతిలో లేగదూడలను పెంచడం ద్వారా అధిక లాభాలు అర్జించవచ్చని జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ సి.శారదమ్మ అన్నారు. మండలంలోని నరసారెడ్డిపల్లి గ్రామంలో శనివారం డిపిఎల్ డిఏ కడప వారి ఆర్థిక సౌజన్యంతో ఏర్పాటు చేసిన లేగ దూడల ప్రదర్శన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాడి రైతులు లేగ దూడల పెంపకంలో మెలుకువలు పాటించినట్లయితే దూడలు ఆరోగ్యావంతంగా పెరుగుతాయన్నారు.అలాగే లేగ దూడల పెంపకంలో మెలుకువలతోపాటు యాజమాన్య పద్ధతులపై అవగాహన కలిగి ఉండాలన్నారు.కృత్రిమ గర్భధారణ ద్వారా మేలు జాతి రకం దూడలు ఉత్పత్తి చేసుకోవచ్చన్నారు.రైతులు మేలు జాతి రకం పై ఆసక్తి చూపినట్లయితే తక్కువ సమయంలోనే ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చు న్నారు.లేగ దూడల ప్రదర్శనలో 42 దూడలు పాల్గొన్నాయి.అనంతరం లేగ దూడల ప్రదర్శనలు ఆమె పరిశీలించారు. ప్రదర్శనకు లేగ దూడలు తీసుకువచ్చిన రైతులతో ఆమె మాట్లాడారు దూడల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పాడి రైతులకు పలు సూచనలు చేశారు.పశు వైద్యాధికారుల సూచనలు పాటిస్తూ ఆరోగ్యవంతంగా పెంపకం చేసిన లేగ దూడల రైతులకు బహుమతులు ప్రధానం చేశారు.మొదటి బహుమతి సుబ్బమ్మ,రెండో బహుమతి వీరారెడ్డి, మూడో బహుమతి నాగ సుబ్బారెడ్డిలకు అందచేశారు.అలాగే ప్రదర్శనలో పాల్గొన్న ప్రతి పాడి రైతుకు స్టీలు గిన్నె,కాల్షియం మందులు,ఎలిక పాముల మందులు ఉచితంగా అందించారు.ఈ కార్యక్రమంలో ఏడి శ్రీనివాసులు రెడ్డి,డిపిఎల్ డి ఏ డాక్టర్లు శివరామి రెడ్డి,శరత్ గొర్రెల విభాగం వైద్యాధికారి నవీన్ రెడ్డి,స్థానిక పశు వైద్యాధికారి ఉపేంద్ర,యారపు రెడ్డి,పశు వైద్య సిబ్బంది కళ్యాణ్,హరిత,రవి జీవన్, పాడి రైతులు పాల్గొన్నారు.

# పశుపోషకులకు ప్రయోజనకరం గోకులం షెడ్లు

## మినీ గోకులం ప్రారంభించిన మండల టిడిపి అధ్యక్షుడు లేబాక నాగేశ్వరరెడ్డి



వల్లూరు మేజర్ న్యూస్ : పశు పోషకులకు ప్రయోజనకరం మినీ గోకులం షెడ్లు అని వల్లూరు మండల టిడిపి అధ్యక్షుడు లేబాక నాగేశ్వరరెడ్డి అన్నారు, మండల పరిధిలోని వెంకటేశాపురం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ అభివృద్ధి శాఖ నిధులతో రైతు పిట్టు సుజాత, భర్త పిట్టు చంద్రకు మినీ గోకులం మంజూరు చేయబడింది, శనివారం స్థానిక అధికారులతో కలిసి మినీ గోకులంను ప్రారంభించిన నాగేశ్వరరెడ్డి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అండగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాడి రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో గోకులం షెడ్ల నిర్మాణాలకు శ్రీకారం చుట్టిందని తెలిపారు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి, కమలాపురం శాసనసభ్యుడు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి సహకారంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు, రైతులకు ఎటువంటి కష్టం వచ్చినా వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రైతులకు అండగా నిలబడి, రైతుల అభివృద్ధి కొరకు ఎంతో కృషి చేశారని తెలిపారు, ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ రామసుబ్బారెడ్డి, అక్కి నరసింహ, దాసరి శ్రీనివాసులు, మాజీ ఉపసర్పంచ్ కృష్ణయ్య, ఉడత సునీల్, చల్ల శివ శంకర్ రెడ్డి, గొర్ల వంశి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికులకు ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకురండి

### సర్పంచ్ చిత్త రవి ప్రకాష్ రెడ్డి



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ : రంగసముద్రం పంచాయతీ పరిధిలో ఉన్న పోరుమామిళ్ల ఆర్టీసీ బస్టాండ్‌లో మోటార్ చెడిపోవడం వల్ల మరుగుదొడ్లు వాడకం లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్న విషయాన్ని రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి తెలుసుకొని ఆయన స్పందించి ఆర్టీసీ సిబ్బంది జమాల్, నాగరాజు, బోస్‌లతో సంప్రదించి మదర్ థెరెసా ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ చిత్తా గిరి ప్రణీత్ రెడ్డికి వాటర్ ట్యాంకర్ పెట్టాల్సిందిగా తెలుపగా మాజీ సర్పంచ్ మాలకొండయ్య సహకారంతో వాటర్ ట్యాంక్ ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజులలో ఎప్పుడైనా ప్రయాణికులకు ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని, తనకు చేతనైన పరిష్కారం అందిస్తానని ఆర్టీసీ సిబ్బందికి ఆయన తెలియజేశారు. సమస్య పట్ల ఆయన తీసుకున్న శ్రద్ధ కు ఆర్టీసీ సిబ్బంది మరియు ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, వైస్ సర్పంచి రుద్రవరం ప్రసాద్ పాల్గొన్నారు.

# అనాధలకు అండగా సేవలు మెండుగా, వివేకానందుని బాటలో 14 ఏళ్లుగా సేవలు

## జాతీయ యువజన దినోత్సవం



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: అదొక మారుమూల కుగ్రామం. అతి సామాన్యమైన పేద రైతు కుటుంబంలో జన్మించాడు ఆ యువకుడు. చదువుకోవడానికి ఆర్థిక పరిస్థితులు అడ్డంగా మారిన తన జీవిత లక్ష్యాన్ని సాధించడానికి చిన్న చితక పనులు చేసి ఉన్నత విద్యను అభ్యసించాడు.. తాను చదువుతున్న సమయంలోనే స్వామి వివేకానందుడి గురించి తెలిసి తన జీవితం తన కోసం కాదని, నలుగురికి మంచి చేయడం కోసం ఉపయోగపడాలని నిర్ణయించుకుని వివేకానంద ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సేవా సంస్థను స్థాపించాడు ఆ యువకుడు. ఒక వైపు సామాజిక సేవ చేస్తూనే ప్రభుత్వ ఉద్యోగం సాధించాడు. తనకు వచ్చే జీతంలో సగభాగాన్ని సేవ కోసం కేటాయించుకున్నాడు. సేవ చేయడానికి పేదరికం, వయస్సు, ఉద్యోగం ఇవేవి అడ్డం కాదని, మంచి మనసుంటే చాలు అని నిరూపిస్తున్నాడు. గత 14 సంవత్సరాలుగా అలుపెరుగుకుండా అనాధలకు, పేదలకు, విద్యార్థులకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న ఆ యువకుడే పాపిజెన్ని రామకృష్ణారెడ్డి. తన లాంటి భావజాలం కలిగిన దాదాపు 50 మంది సభ్యులతో, స్వచ్ఛందంగా సాయం చేసే దాతల సహకారంతో తాను చేస్తున్న సేవా కార్యక్రమాలు. జన్మనిచ్చిన తల్లి, జన్మకు కారణమైన తండ్రి, జన్మించిన ఊరు జీవితాంతం గుర్తుంచుకోవాలనే ఈ అభిప్రాయాన్ని నరనరాన జీర్ణించుకున్న రామకృష్ణారెడ్డి తాను పుట్టిపెరిగిన తెల్లపాడు గ్రామంలో ఎన్నో ఏళ్ళుగా ఉంటున్న నాటుసారా మీద ఉద్యమం చేపట్టి సంపూర్ణ మద్యపాన నిషేధం చేయగలిగారు. గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ప్రతి ఏటా చలికాలంలో అనగా నవంబర్ నెలలో రోడ్ల మీద ఉండే అభాగ్యులకు దుప్పట్లు పంపిణీ చేసి ఆసరాగా నిలుస్తున్నారు. ఇప్పటివరకు దాదాపు 3000 మంది నిరాశ్రయులకు దుప్పట్లు అందించి తమ సేవాభావం చాటుకున్నారు. కలసపాడు, కాశినాయన, పోరుమామిళ్ల మండల పరిసరాల్లో మరణించిన 57 మంది అనాథలకు అన్ని తామై సంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలు నిర్వహించి ఆత్మబంధువులయ్యారు. ఫ్రీజర్ బాక్సు, వైకుంఠ రథం ఏర్పాటు చేసి పేదల అంతిమసంస్కారాలకు సహకారం అందిస్తున్నారు. ఆకలితో అల్లాడే వారికి అన్నదానాలు చేస్తూ ఆకలిని తీరుస్తున్నారు. కష్టాలతో సతమతమవుతున్న నిరుపేదలకు నిత్యావసర సరుకులు ఇస్తూ భరోసా కల్పిస్తున్నారు. 67 ప్రభుత్వ పాఠశాలల్లోని 3,182 మంది పేద విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు వంటి విద్యా సామాగ్రి పంపిణీ చేశారు. పదోతరగతి విద్యార్థులకు 4,700 కెరీర్ గైడెన్స్ పుస్తకాలను, పరీక్షా సామాగ్రిని పంపిణీ చేశారు. పేద విద్యార్థులకు చదువుపరంగా తమ వంతు సహాయం చేసి బాసటగా నిలుస్తున్నారు. యువతలో, విద్యార్థుల్లో మానవతా విలువలు పెంపొందించాలని 160 పైగా వ్యక్తిత్వ వికాస సదస్సులు నిర్వహించారు. తొమ్మిది, పది, ఇంటర్ పిల్లలకు తల్లిదండ్రుల ప్రాముఖ్యత గురించి తెలిసేలా వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులను అందజేస్తున్నారు. వివేకానంద బోధనలతో కూడిన 4800 పుస్తకాలను పంపిణీ చేశారు. విజ్ఞాన దీపిక, కలాం-సలాం, సేవాంజలి అనే పుస్తకాలను రూపొందించి 2500 మందికి ఉచితంగా అందచేశారు. గ్రామాల్లో యువత సహకారంతో గ్రంథాలయాలు ఏర్పాటు చేస్తున్నారు. రక్తదానం పట్ల చైతన్యం తీసుకువస్తున్నారు. ఆపదలో, అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారికి రక్తం సమకూరుస్తున్నారు. గ్రామాల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో శ్రమదానం చేసి మొక్కలు నాటి, సంరక్షిస్తున్నారు. ఏటా వివేకానందుడి జయంతిని చాలా ఘనంగా జరుపుతున్నారు. సమాజంలోని స్ఫూర్తి వంతమైన 420 మందిని గౌరవంగా సత్కరించారు. నిరుపేదలు కలిగిన రామాయ్యపల్లె, వరికుంట్ల కాలనీల్లో పలు సేవలు చేస్తున్నారు. నిత్యావసరాలు, బట్టలు, చెప్పులు, దుప్పట్లు వంటివి అందిస్తున్నారు. కరోనా సమయంలో 136 కుటుంబాలకు నిత్యావసర వస్తువులు అందచేశారు. ఓబుళాపురం గ్రామ సమీపంలో సగిలేరు నది ఒడ్డున ప్రశాంతమైన వాతావరణంలో వివేకానంద సేవాశ్రమంను ఏర్పాటు చేసి అనాథలకు ఉచితంగానే ఆశ్రయం కల్పించి అండగా నిలుస్తున్నారు. మలమూత్రాలు, పురుగులు పట్టినవారికి సైతం సేవలందిస్తూ మానవత్వాన్నికి ఊపిరి పోస్తున్నారు. వీరు చేస్తున్న సేవలకు నిదర్శనంగా జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు 100కి పైగా పురస్కారాలు అందించడం గర్వించదగిన విషయమన్నారు. ఆదరణ లేని అభాగ్యులకు, వృద్దులకు, వికలాంగులకు, అంత్య దశలో ఉన్నవారికి ఆహారంతో పాటు ఆప్యాయతను పంచుతున్నాము. ఎక్కడ ఆదరణ లేని వారు కనపడినా 8897292237 అనే ఫోన్ నెంబర్ కు తెలియచేస్తే మా సేవాశ్రమంలో ఆశ్రయం కల్పించి కొత్త జీవితాన్ని ఇస్తాం. దాతల సహాయంతో అన్ని రకాల వసతులు సమకూర్చుకుంటున్నాం. భవిష్యత్తులో మరిన్ని సేవలు చేసేందుకు కృషి చేస్తాం. దాతల సహకారం, ఆత్మీయుల ప్రోత్సాహం మరువలేనిది అని రామకృష్ణారెడ్డి తెలిపారు.

# పరిశ్రమల సహకారంతో ఉన్నత విద్యాభివృద్ధి- వైవియు వి.సి.



కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: ఉన్నత విద్యలో ప్రయోగాత్మక అభ్యసనం, ఒకే దేశము ఒకే పరీక్ష, నిరంతర సమగ్ర మూల్యాంకన పద్ధతుల, వినూత్న పద్ధతుల అమలు పై వైస్ ఛాన్సలర్ సమావేశం చర్చించినట్లు యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె. కృష్ణారెడ్డి వెల్లడించారు. తమిళనాడులోని వెల్లూరు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలోని అన్నా ఆడిటోరియంలో 'అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్శిటీస్ (ఏఐయు)' 10,11 తేదీలలో 'పునరాలోచన అసెస్‌మెంట్ మూల్యాంకనం'పై రెండు రోజుల సౌత్ జోన్ వైస్-ఛాన్సలర్ల సమావేశంలో సౌత్ జోన్ వైస్-ఛాన్సలర్ల సమావేశంలో వైవీయూ వీసీ ఉన్నత విద్య పై ప్రసంగించారు. స్టార్టప్‌లు, పెట్టుబడిదారులు, ఇంక్యుబేటర్‌లతో సహకారాన్ని అన్వేషించడం ద్వారా ఆవిష్కరణలను పెంపొందించడంలో విశ్వవిద్యాలయం నిబద్ధతతో ఉందన్నారు. విద్యా సంస్థలు పరిశ్రమలతో అనుసంధానమై పనిచేస్తే నైపుణ్యత గల విద్యార్థులు సమాజం లో వస్తారని ఆ దిశగా ప్రయత్నాలు జరగాలన్నారు. విద్యాలయంలో పర్యావరణ వ్యవస్థను పెంపొందించడానికి మద్దతు ఇచ్చే మార్గాలను అన్వేషించడానికి టి-హబ్ అధికారులతో సంభాషించారు. భారతదేశ మేధో వారసత్వాన్ని పరిరక్షించడంలో దానిని యోగి వేమన విశ్వవిద్యాలయంలో ఆధునిక విద్యలో చేర్చడంలో చెన్నైలోని సిద్ధాంత నాలెడ్జ్ ఫౌండేషన్‌తో చర్చలు జరిపారు. స్టార్టప్‌లు, పెట్టుబడులు, ఇంక్యుబేటర్‌లతో సహకారాన్ని అన్వేషించడం ద్వారా ఆవిష్కరణలను పెంపొందించడంలో విశ్వవిద్యాలయ నిబద్ధతను సదస్సు దృష్టికి తెచ్చారు. నూతన ఆవిష్కరణలు, నైపుణ్యత, ర్యాంకింగ్, మూల్యాంకనపై ప్రభుత్వ, ప్రైవేట్, డీమ్డ్ విశ్వవిద్యాలయాలకు సంబంధించి దక్షిణ భారతదేశంలోని దాదాపు 100 ఉన్నత విద్యా సంస్థల వీసీలు ఒకచోట భేటీ అయ్యారు. ఈ చర్చల్లో యోగి వేమన విశ్వవిద్యాలయం ప్రొఫెసర్. కె. కృష్ణా రెడ్డితో పాటూ ఆంధ్ర ప్రదేశ్ నుంచి, ప్రొఫెసర్ చి. పాపారావు (శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి), ప్రొఫెసర్ అనిత (ఎస్‌కె విశ్వవిద్యాలయం, అనంతపురం), ప్రొఫెసర్ ఎన్‌టికె. నాయక్ (రాయలసీమ యూనివర్శిటీ) చర్చలలో పాల్గొని, భారతదేశ ఉన్నత విద్యపై సమ్మిళిత వృద్ధికి విలువైన సూచనలను అందించారు.

# స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న త్యాగాలు, భావి తరాలకు స్ఫూర్తిదాయకం

## జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు



కడప, మేజర్‌న్యూస్: స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న త్యాగాలు, భావి తరాలకు స్ఫూర్తిదాయకం అని జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు అన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ మీటింగ్ హాల్ నందు జిల్లా బిసిసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. వడ్డె ఓబన, 11 జనవరి 1807న నంద్యాల జిల్లా, సంజమల మండలంలోని నొస్సం గ్రామంలో జన్మించారు. ఆయన వడ్డె సుబ్బన్న మరియు సుబ్బమ్మ దంపతులకు జన్మించారని, వడ్డె ఓబన గ్రామ రక్షకునిగా (తలారి) పని చేసారని అయితే, బ్రిటీష్ పాలనతో గ్రామ రక్షకుల జీతాలు రద్దు చేయబడిన తరువాత, రైతులపై అధిక పన్నులు విధించడం ప్రారంభం కావడంతో, బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమం మొదలైందని అన్నారు. 1845 సం?లో వడ్డె ఓబన్న ఈ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారన్నారు. ఆయన సుమారు 9,000 మంది సైనికులతో బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం మొదలుపెట్టారని చెప్పారు.. ఈ ఉద్యమం శ్రీ ఉయ్యాలవాడ నరసింహ రెడ్డి నేతృత్వంలో సాగిందని ఈ ఉద్యమం ముఖ్యంగా రైతుల హక్కులను రక్షించడానికి, వారి న్యాయం కోసం పోరాడటానికి మరియు బ్రిటిష్ అధికారానికి వ్యతిరేకంగా నినాదం చేస్తూ సాగిందని అన్నారు. 1846 జూలై 10న, కోవెలకుంట్ల తహసిల్దార్ కార్యాలయం మరియు ఖజానా పై దాడి చేసిన తరువాత, వడ్డె ఓబన్న నేతృత్వంలో గ్రామస్తులు ఆ స్థలంలోని ఖజానా నిధులను సర్వత్రా పీడనకు గురైన రైతులకు పంపిణీ చేసారు. ఈ ఘటనకు ప్రతిగా, బ్రిటిష్ అధికారులు జాన్ కోక్రెన్ నేతృత్వంలో తిరుగుబాటుదారులపై పోరు ప్రకటించారని అన్నారు. జూలై 23 నుండి అక్టోబర్ 6 వరకు జరిగిన అనేక యుద్ధాలలో, వడ్డె ఓబన్న తన సైన్యంతో కలిసి ధైర్యంగా పోరాడారు. ఆయన సైన్యంలో వడ్డె, బోయ, యానాది, చెంచు వంటివారు భాగస్వాములుగా ఉన్నారన్నారు. కానీ, అనేక కష్టాలు, వంచెనల మధ్య బ్రిటిష్ దండలను ఎదుర్కొంటూ పోరాటం సాగించారని అన్నారు. శ్రీ వడ్డె ఓబన్న గారు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ప్రజల కోసం చేసిన పోరాటంలో ఒక కీలక పాత్ర పోషించారు. ఆయన నేతృత్వంలో జరిగిన ఉద్యమం, 1857లో జరిగిన స్వాతంత్ర్య సమరానికి ముందు భారతదేశంలోని బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన ప్రతిఘటనలో ఒక ముఖ్యమైన భాగంగా నిలిచిందని చెప్పారు. తొలి నుండి, వడ్డె ఓబన్నగారు పేద రైతులు, గ్రామస్తుల హక్కులను కాపాడటానికి, వారికి న్యాయం చేయాలని, బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ప్రతిఘటించేందుకు తమ ప్రాణాలను అర్పించారని ఆయన పోరాటంలో వడ్డె, బోయ, యానాది, చెంచు వంటి ఇతర సామాజిక వర్గాలకు చెందిన వ్యక్తులు కూడా పాల్గొని సహకరించారని తెలిపారు. ఈ పోరాటం స్వాతంత్ర్య సాధనలో ముఖ్యమైన ఒక అధ్యాయంగా నిలిచి, వడ్డె ఓబన్నగారిలో ఉన్న ప్రజాస్వామ్య విలువలను మరియు వారి ధైర్యం ప్రజలకు తెలియవచ్చినదని తెలిపారు. ఈ క్రమంలో, తెలుగు రాష్ట్రాల్లో, ముఖ్యంగా వడ్డెర సంఘంలో ఆయనకు ఉన్న గౌరవం మరింత పెరిగింది. ప్రజలు ఆయనను బ్రిటిష్ పాలను వ్యతిరేకంగా పోరాడిన వీరుడిగా, సామాన్యుల హక్కుల కోసం చేసిన పోరాటంలో నాయకుడిగా గుర్తించడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో, 2025 జనవరి 8న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారు జి.ఓ.ఎమ్.ఎస్. నెం. 5, సా.ప. (ప్రొటోకాల్- బి) శాఖ ద్వారా ఒక సరికొత్త నిర్ణయం తీసుకుందని ప్రతీ సంవత్సరం జనవరి 11న "శ్రీ వడ్డె ఓబన్న జయంతి" ని అధికారికంగా జరుపుకోవాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ ఆదేశం శ్రీ వడ్డె ఓబన్నగారి వారసత్వాన్ని గౌరవించేలా, ఆయన త్యాగాలను, సమాజం కోసం ఆయన చేసిన సేవలను గుర్తించుకోవడం కోసం తీసుకోబడిందని అన్నారు. ఇది కేవలం ఒక జయంతి జరుపుకునే విషయమే కాకుండా, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా చేసిన స్వాతంత్ర్య పోరాటం, ఆగ్రహం, ధైర్యం, ప్రజా ప్రయోజనం కోసం చేసిన కృషికి నేటి తరం వారి మనస్సులలో గాఢమైన గుర్తింపును అందించే ఒక స్థిరమైన చర్యగా నిలుస్తుందని అన్నారు. ఈ నిర్ణయంతో శ్రీ వడ్డె ఓబన్నగారు చేసిన త్యాగాలు, ఆయన జీవితం యువతకు ఒక స్ఫూర్తిగా మారుతుంది. ఈ జయంతి బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ఇతర సాహసికులు, స్వాతంత్ర్య యోధుల పోరాటాల ప్రాముఖ్యతను కూడా ప్రజలకు తెలియజేస్తుందని చెప్పారు. వడ్డె ఓబన్న తన ప్రజల కోసం, రైతుల కోసం, బ్రిటిష్ పాలనను అంతమొందించేందుకు చేసిన త్యాగం, దేశభక్తి, ధైర్యం ప్రజల హృదయాలలో నిలిచిపోయింది. ఆయన వీరత్వం మరింతగా తెలుగు రాష్ట్రాలలో గుర్తించబడింది. అక్టోబరు 6 న ఆయన మరణ వార్షికాన్ని, జనవరి 11న ఆయన జయంతిని వివిధ ప్రాంతాలలో చేస్తూ, ఆయనను గౌరవిస్తూ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో జిల్లా బి.సి. సంక్షేమ శాఖ అధికారి కృష్ణయ్య, సాంఘీక సంక్షేమ శాఖ డిడి సరస్వతి, స్టెప్ సీఈవో సాయి గ్రెస్ వడ్డెర కుల నాయకులు నారాయణ, రమణ, లింగమూర్తి, రమణ, బండారు వెంకటరమణ, వల్లెపు నాగేశ్వరరావు, సింహాద్రి, గండికోట వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు సంక్రాంతి సంబరాలు విజయవంతం





**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** మండలంలోని స్థానిక శ్రీ నలంద ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు వైభవంగా నిర్వహించామని పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లక్ష్మణ స్వామి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మొదటగా విద్యార్థిని విద్యార్థులకు ముగ్గుల పోటీలు సీనియర్స్, జూనియర్స మరియు సబ్ జూనియర్స్ మూడు కేటగిరి లలో 64 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. సంక్రాంతిలో మొదటి పండుగ భోగి పండుగ సందర్భంగా భోగి మంటలు ,పొంగిళ్ళు,విద్యార్థినివిద్యార్థులకు వారి తల్లిదండ్రుల ద్వారా భోగి పండ్లను వేసి ఆశీర్వదించారు. సంక్రాంతిలో రెండో పండగ సందర్భంగా హరిదాసులు, కోడి పందాలు పండుగ యొక్క విశిష్టతను తెలుపుతూ పాటలతో నృత్యాలు ఆలాగే ప్రసాదాలు అందరికీ పంచడం జరిగింది. సంక్రాంతిలో మూడోపండగసందర్భంగాగో పూజలు ,గొబ్బెమ్మలు పాటలతో కార్యక్రమాలు నిర్వహి ంచడం జరిగింది. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ సిద్ధవటం మేనేజర్ గంగాదేవి, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ,ఉప్పరపల్లి శ్రీవిద్య విచ్చేశారు వీరు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్నటువంటి సృజనాత్మను వెలికి తీయటానికి ముగ్గుల పోటీలు నిర్వహించడం అందులో 64 మంది విద్యార్థులు పాల్గొనడం అభినంద నీయమన్నారు.అలాగే ప్రతి పండుగ ల యొక్క విశిష్టతను తెలుపుతూ కార్యక్రమాలు విద్యార్థులకు తెలియజేయడమనేది నేటి తరానికి ఎంతైనా అవసరం ఉందని వారు తెలిపారు. అందులకు యాజమాన్యానికి ప్రత్యేకమైనటువంటి అభినం దనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పరిశీలకులుగా ఎస్వీబీవీడీ సభా హై స్కూల్ ఎండి మధుసూదన వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బాలు గారి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ఈ వేడుకలలో మా పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొనడం చాలా సంతోషదాయకమన్నారు అలాగే వారందరికీ ముందస్తు సంక్రాంతి వేడుకలు యొక్క శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు

# వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలి

– సంక్రాంతి పండుగకు తమ ఊరికి వెళ్లే వాహనదారులు రోడ్డు నిబంధనలు తప్పక పాటించాలి

– రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** వాహనదారులు హెల్మెట్ ధరించి, సీట్ బెల్ట్ వేసుకుని జాగ్రత్తగా వాహనాలు నడపాలని రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండుగకి దూరప్రాంతాల నుంచి బైక్ లేదా కార్లలో తమ ఊరికి వెళ్తున్న వాళ్ళు జాగ్రత్తగా రోడ్డు నియమ నిబంధనలు పాటిస్తూ జాగ్రత్తగా డ్రైవింగ్ చేస్తూ వెళ్లాలన్నారు. మీ కోసం మీఇంటి వద్ద తల్లిదండ్రులు, అన్నదమ్ములు, అక్కచెల్లలు, భార్యపిల్లలు, బంధు మిత్రులు, ఎదురు చూస్తూ ఉంటారని బైక్ పై వెళ్తున్న వాళ్ళు హెల్మెట్, కార్ లో వెళ్ళే వాళ్ళు సీట్ బెల్ట్ తప్పక ధరించాలన్నారు. పండుగ ప్రతి సంవ త్సరం వస్తుంది, కానీ ప్రాణం పోతే తిరిగి రాదని వాహనదారులను హెచ్చరించారు.

# ఆరుద్ర నక్షత్రం,పుష్యమాసం కలయిక అరుదైన ఘట్టం

– 13న మడికయ్యల శివాలయంలో విశేష పూజలు – ఆలయ ప్రధాన అర్చకులు టీ.విశ్వేశ్వర ప్రసాద్ వెల్లడి



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ఆరుద్ర నక్షత్రం,పుష్యమాసం,పౌర్ణమి పురస్కరించుకొని ఈనెల 13వ తేదీ సోమవారం మడికయ్యల శివాలయంలోని శ్రీయోగభోగేశ్వర స్వామికి విశేష పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు టి.విశ్వేశ్వర ప్రసాద్ తెలిపారు.ఈ మేరకు శనివారం ఆలయ ప్రాంగణం నందు ఆయన మాట్లాడుతూ 110 సంవత్సరాల తరువాత ఇటువంటి సందర్భం వస్తుందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా యోగభోగేశ్వర స్వామికి రుద్రాభిషేకం నిర్వహించడం జరుగుతుందన్నారు.కావున భక్తాదులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థ, ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు. మనుషులు చేసిన పాపాలనుంచి విముక్తి పొందడానికి ఆరుద్ర ఉత్సవం మంచి అవకాశమనే చెప్పాలి. పుష్యమాసంలో వచ్చే ఆరుద్ర నక్షత్రం రోజున శైవ క్షేత్రాలలో ఆర్ద్రోత్సవం నిర్వహిస్తారు.ఆ రోజున శైవలయాల్లో విశేషంగా నిర్వహించే ఆర్ద్రోత్సవంలో పాల్గొనడానికి భక్తులు అధిక సంఖ్యలో ఆలయాలకు చేరుకుం టారు. ఆర్ద్రోత్సవంలో స్వామివారిని దర్శించుకోవడం వలన పాపాలు దూరమవుతాయని పురాణ వచనం చెబుతోంది.ఈ రోజున ఉపవాస దీక్ష చేపట్టి ప్రదోష కాలంలో శివుడికి అభిషేకం చేయాలి,అత్యంత భక్తి శ్రద్ధలతో పరమ శివుడిని, బిల్వదళాలతో పూజించాలని, స్వామివారి ఆలయంలో దీపాలను వెలిగించాలి. ఈ విధంగా స్వామివారి జన్మనక్షత్రం రోజున ఆయనను అంకితభావంతో ఆరాధించడం వలన,సమస్త పాపాలు తొలగిపోయి,సకల శుభాలు కలుగుతాయనిఆధ్యాత్మికగ్రంధాలు చెబుతున్నాయి.ఈసందర్భంగాఅన్ని శివాలయాల్లో ఆరుద్ర దర్శన మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు.

# ఫైనల్‌కు ఎంపికైన వెంకట రాజంపేట – చింతకాయలపల్లె జట్లు

బహుమతుల ప్రధానోత్సవానికి హాజరుకానున్న సుగవాసి



**రాజంపేట రూరల్,మేజర్‌న్యూస్ :** రాజంపేట మండలం వెంకట రాజంపేట గ్రామం ఊటుకూరు చెరువు ప్రాంగణంలో గత నెల 15న ప్రారంభమైన గీతాంజలి ప్రీమియర్ లీగ్ సీజన్ 3 క్రికెట్ పోటీలు సెమీఫైనల్ ముగించుకొని ఫైనల్ కు చేరాయి. ఈ సెమి ఫైనల్ పోటీల్లో వెంకటరాజంపేట టిఆర్ లేవన్స్ జట్టు – రాజంపేట వాసు లెవన్స్ జట్టు తలపడగావెంకటరాజంపేట రాయల్స్ టి ఆర్ లేవాన్స్ జట్టు విజేతగా నిలిచింది. అలాగే చింతకాయలపల్లి లేవనే జట్టు – భువనగిరి పల్లి రాయల్స్ జట్టు తలపడగా భువనగిరి పల్లి జట్టు పరాజయం చెంది చింతకాయలపల్లె జట్టు విజేతగా నిలిచింది. ఫైనల్ పోటీలకు వెంకట రాజంపేట రాయల్స్ టిఆర్ లెవన్స్ జట్టు మరియు చింతకాయలపల్లి లెవన్స్ జట్లు ఫైనల్ పోటీల్లో తలపడను న్నాయి. ఈ ఫైనల్ పోటీలు ఆది వారం ఉదయం 9.30 నుండి 10 గంటల మధ్య ప్రారంభం కాను న్నాయి. ఈ ఫైనల్ పోటీల్లో విజేతగా నిలిచిన వారికి మరియు రన్నర్‌గా నిలిచిన వారికి బహుమతులు అందజేయడానికి రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్‌సుగువాసిబాల సుబ్రమణ్యంను ముఖ్యఅతిథిగా ఆహ్వానించినట్లు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గీతాంజలి విద్యా సంస్థల అధినేత ఎస్వీ రమణ తెలియజేశారు. ఈ ఫైనల్ పోటీల్లో విజేతగా నిలిచిన వారికి సుగవాస బాలసుబ్రమణ్యం చేతుల మీదుగా బహుమతిగా 50వేల రూపాయలు, రన్నర్‌గా నిలిచిన వారికి 30000 రూపాయలు నగదు బహుమతి కూడా అందజేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. దాదాపు నెలరోజులుగా జరుగుతున్న ఈ ప్రీమియర్ లీగ్ సీజన్ 3 పోటీలకు రాజంపేట మండలం నుంచి కాకుండా చుట్టుపక్కల మండలాల నుంచి అనేక గ్రామాలు పోటాపోటీగా తలపడ్డాయని , ఫైనల్ కు వెంకట రాజంపేట రాయల్స్ టిఆర్‌లెవన్స్ జట్టు చింతకాయలపల్లి లెవన్ జట్టు నిలిచి ఆదివారం హోరాహోరీగా ఈ పోటీలు జరుగుతాయి అన్నారు. కావున ప్రజలందరూముఖ్యంగాక్రికెట్ అభిమానులు క్రీడాకారులు అందరు పాల్గొని ఈ పోటీలను తిలకించి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# కల్మషం లేని రాజకీయ నాయకుడు చల్లపల్లి నరసింహారెడ్డి

– బీజేపీ నాయకుడు తరిగొండ వెంకటరమణారెడ్డి కితాబు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** కల్మషం లేని రాజకీయ నాయకుడు బిజెపి జాతీయ నాయకుడు చల్లపల్లి నరసింహారెడ్డిని ఆ పార్టీ నాయకుడు తరిగొండ వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి చల్లపల్లి జన్మదిన వేడుకలు నిరాడంబరంగా జరిగాయి.ఈ వేడుకలకు వెంకటరమణారెడ్డి హాజరై చల్లపల్లికి పుష్పగుచ్ఛం అందజేసి,శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ బలోపేతానికి చల్లపల్లె ఎనలేని కృషి చేశారని,తద్వారా దేశస్థాయి నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు.ఎటువంటి పదవులు ఆశించకుండా పార్టీ కోసంపనిచేసిన నాయకుడు అని కొనియాడారు.పార్టీ కార్యకర్తలకు ఏ ఆపద వచ్చిన తక్షణం స్పందించి వారిని ఆదుకునే మనస్తత్వం ఆయనదని గుర్తు చేశారు.నిరంతరంభాజపాఅభివృద్ధికోసం పని చేస్తున్న చల్లపల్లి నరసింహారెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, అత్యున్నత పదవులు అలంకరించాలనిఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో గంధర్వరెడ్డి పాల్గొన్నాడు.

# వైకుంఠ ఏకాదశిని పర్వదినం వేళ భక్తులకు ప్రసాదం పంపిణీ

– లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని కదిరి రోడ్డులోని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో శుక్రవారం లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి కుటుంబ సభ్యులచే భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఇందులో భాగంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా భాస్కరాచారి మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి ఎంతో పవిత్రమైందన్నారు.దేవతలను భక్తులు ఉత్తరద్వారంలో దర్శించుకోవడం ఈరోజు యొక్క విశిష్టత అన్నారు.ఉత్తర ద్వార దర్శనంతో భక్తులకు ఎంతో పుణ్యం లభిస్తుందన్నారు.ఇంతటి శుభప్రదమైన రోజున భక్తులకు ప్రసాదం పంపిణీ చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు.ఆ కలియుగ దైవం శ్రీవెంకటేశ్వర స్వామి,కాలజ్ఞానం రూపకర్త శ్రీవీరబ్రహ్మేంద్ర స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలు,ఆయురారోగ్యాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు.

# వెలుగు ప్రత్యేక పాఠశాలలో అన్నవితరణ

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని అమ్మచెరువుమిట్ట నందు డాక్టర్ ఏ.వి.సుబ్బారెడ్డి ఆయన సతీమణి మాధవిలు శనివారం వెలుగు ప్రత్యేక పాఠశాలకు మరియు వృద్ధాశ్రమానికి విచ్చేసి వెలుగు చిన్నారులను వృద్ధులను ప్రేమతో పలకరించి,ఇంత మందికి సేవలను అందజేస్తున్న యం.ఉదయ్ మోహన్ రెడ్డి సేవ అమోఘమైందని తెలియజేశారు. అనంతరం మాధవి తండ్రి గంగిరెడ్డి జ్ఞాపకార్థం బియ్యం,పండ్లు వెలుగు సెక్రటరీ యం.ఉదయ్ మోహన్ రెడ్డి భాగ్యలక్ష్మికి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వెలుగు సెక్రటరీ ఉదయ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఎంతో సేవ దృక్పథంతో గంగిరెడ్డి జ్ఞాపకార్థం సందర్భంగా బియ్యం,పండ్లు అందజేసిన డాక్టర్ సుబ్బారెడ్డి మరియు మాధవిలకు కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలోడాక్టర్ఏ.వి.సుబ్బారెడ్డి ఆయన సతీమణి మాధవి, వెలుగుసెక్రటరీయం.ఉదయ్‌మోహన్‌రెడ్డి,కన్వీనర్ భాగ్యలక్ష్మి ,ప్రిన్సిపాల్ లీనా కుమారి,సోషల్ వర్కర్ గీత,వార్డెన్ స్వీటీ,వృద్ధులు పాల్గొన్నారు.



# జూదం,కోడి పందెముల జోలికెళ్తే కఠినచర్యలు తప్పవు

– సీఐ జీవన్ గంగానాథ్ బాబు హెచ్చరిక



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్** : మండల పరిధిలోని ప్రజలం దరూ రాబోవు సంక్రాంతి పండుగను ఆహ్లాదకరమైన వాతావ రణంలో జరుపుకోవాలని బి.కొత్తకోట సిఐ జీవన్ గంగానాథ్ బాబు పేర్కొన్నారు.ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లా డుతూ ప్రశాంతంగా పండుగలను జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా జూదగాళ్లను,కోడి పందాలుకు అనుమతి లేదన్నారు. సంక్రాతి పండుగ ముసుగులో జూదాలు,కోడి పందాలు,జల్లికట్టు లాంటి క్రిడలు ఇతర చట్టవ్యతిరేకమైన పనులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు.పండుగల వేళ ప్రత్యేక బృందాలతో గస్తీ నిర్వహిస్తామని,గత సంఘటనల ఆధారంగా నిఘా ఉంచుతా మన్నారు. ఇప్పటికే పాత కేసుల్లో కొంతమంది ముద్దాయిలను బైండోవర్ చేయడం జరిగింది.వ్యసనాలకు బానిసలై పండగల పూట కూడా వినోదం పేరుతో కోడి పందాలు,జూదం ఆడి నష్టపోయి కుటుంబాలలో శోకాన్ని నింపవద్దని హితవు పలికారు.కుటుంబ సమేతంగా సంతోషకర వాతావరణంలో పండగలను జరుపుకోవాలని సూచించారు.